TEL:T/TG/2024/0814

# మన వెలుగు

ప్రతి వార్త ప్రజల వైపు    తెలుగు దినపత్రిక

MANA VELUGU TELUGU DAILY

## విలేఖరులు కావలెను...

మన వెలుగు తెలుగు దినపత్రికకు
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు
మరియు నియోజకవర్గ,మండలవారిగా విలేఖరులు కావలెను,
తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలు
రాయగలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును..
మరిన్ని వివరాలకు సంప్రదించండి...

నెట్ వర్క్ ఇంచార్జి సెల్ : 9533397954

పబ్లిషర్ : హైదరాబాద్    సంపుటి :01    సంచిక : 140    ఆదివారం 12-01-2025    పేజీలు :06    వేల : 05/-

## ఈ నెలాఖరులోగా ఉస్మానియా

## ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన

◈ ఆదిశగా చర్యలు చేపట్టండి
◈ భవిష్యత్ అవసరాలకనుగుణంగా డిజైన్లు ఉండాలి
◈ అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**హైదరాబాద్ (మన వెలుగు) జనవరి 11 :** ఈనెలాఖరులోగా కొత్త ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేసేందుకు వీలుగా చర్యలు తీసుకోవాలని అధికారులకు ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి సూచించారు. కొత్త ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణంపై శనివారం తన నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులతో సమీక్ష నిర్వహించారు. గోషామహల్ లో ప్రతిపాదిత స్థలానికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ శాఖ పరిధిలో ఉన్న ఆ స్థలాన్ని వైద్యఆరోగ్య శాఖకు వీలైనంత త్వరగా బదిలీ చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. రెండు శాఖల మధ్య భూ బదలాయింపు ప్రక్రియ, ఇతర పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయాలన్నారు. ప్రతిపాదిత స్థలంలో చేపట్టాల్సిన నిర్మాణాలకు



సంబంధించిన నమూనా మ్యాప్ లను అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. అధికారులు సూచించిన మ్యాప్ లలో పలు మార్పులు, చేర్పులను సూచించారు సీఎం. అన్ని రకాల ఆధునిక వసతులతో ఉండేలా ఆసుపత్రి నిర్మాణం ఉండాలన్నారు సీఎం. రోడ్లు, పార్కింగ్, మార్చురీ, ఇతర మౌలిక సదుపాయాల విషయంలో భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని నమూనాలను రూపొందించాలని సూచించారు. భవిష్యత్తులో రోడ్డు విస్తరణ, ఫ్లై ఓవర్ లాంటి నిర్మాణాలు చేపట్టినా ఇబ్బందులు తలెత్తకుండా ఉండేలా ముందుచూపుతో డిజైన్లను రూపొందించాలన్నారు. అత్యాధునిక వసతులతో పాటు రోగుల సహాయకులు సేదతీరేందుకు గ్రీనరీ, పార్క్ లాంటి సదుపాయాలు ఉండేలా చూడాలన్నారు. కార్పోరేట్ ఆసుపత్రులకు ధీటుగా అత్యాధునిక వసతులతో ఆసుపత్రి నిర్మాణం ఉండేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. కొత్త ఉస్మానియా ఆసుపత్రి భవనాలు, ఇతర నమూనాలకు సంబంధించి పూర్తిస్థాయి డిజైన్లను రూపొందించాలన్నారు. ఈ నెలాఖరులోగా ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేసేందుకు వీలుగా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు.

## రెచ్చిపోతున్న ట్రంప్ మద్దతు దారులు

◈ త్వరలో అమెరికా అధ్యక్షుడిగా

◈ భారత్‌పై విషం చిమ్ముతూ ఎక్స్‌లో విద్వేష పోస్టులు



2లో

**వాషింగ్టన్ :** త్వరలో అమెరికా అధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం చేయబోతున్న డొనాల్డ్ ట్రంప్ మద్దతుదారులు రెచ్చిపోతున్నారు. భారత్‌పై విషం చిమ్ముతూ ఎక్స్‌లో విద్వేష పోస్టులు పెడుతున్నారు. భావోద్వేగాలను రెచ్చగొట్టేలా వ్యాఖ్యలు చేస్తున్నారు. గత సంవత్సరం చివరి వారాల్లో సామాజిక మాధ్యమం ఎక్స్‌లో భారత్‌కు వ్యతిరేకంగా విద్వేష ప్రచారం జరిగింది. ఈ ప్రచారానికి డొనాల్డ్ ట్రంప్ మద్దతుదారులు మరింతగా ఆజ్యం పోస్తున్నారు.

## కెనడా ప్రధాని ట్రూడో స్థానంలో

## మార్చి 9న కొత్త నాయకుడి ఎన్నిక



2లో

**ఒట్టావో :** కెనడా ప్రధానిగా జస్టిన్ ట్రూడో తన పదవికి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. ట్రూడో నిర్ణయంతో కెనడా తదుపరి ప్రధాని ఎవరనేది ఆసక్తికరంగా మారింది. ఈ క్రమంలోనే లిబరల్ పార్టీ కీలక ప్రకటన చేసింది. మార్చి 9న ట్రూడో స్థానంలో కొత్త నాయకుడిని ఎన్నుకోనున్నట్లు ప్రకటించింది. 'లిబరల్ పార్టీ ఆఫ్ కెనడా మార్చి 9న కొత్త నాయకుడిని ఎన్నుకుంటుంది. 2025 ఎన్నికల్లో పోరాడి గెలిచేందుకు సిద్ధంగా ఉంది' అని ఆ పార్టీ అధ్యక్షుడు సచిత్ మెహ్రా ఒక ప్రకటనలో తెలిపారు.

## రేపటి నుంచి 15 వరకు కైట్ అండ్ స్వీట్ ఫెస్టివల్

◈ మంత్రి జూపల్లి కృష్ణారావు వెల్లడి
కైట్ ఫెస్టివల్‌లో మొత్తం 50 దేశాల
◈ ప్లేయర్స్ పాల్గొంటారని వెల్లడి



**హైదరాబాద్ (మన వెలుగు) జనవరి 11 :** సంక్రాంతి పండుగ నేపథ్యంలో సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో సోమవారం నుంచి ఈనెల 15 వరకు కైట్ అండ్ స్వీట్ ఫెస్టివల్ నిర్వహించనున్నట్టు మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ స్వీట్ ఫెస్టివల్ పోస్టర్‌ను మంత్రి విడుదల చేశారు."వివిధ రాష్ట్రాలకు చెందినవారు స్వీట్ ఫెస్టివల్‌లో పాల్గొంటారు. ఇండోనేషియా, శ్రీలంక, కాఠ్‌మాండూ, స్కాట్‌లాండ్, మలేసియా, ఇటలీ, దక్షిణాఫ్రికా, నెదర్లాండ్స్ సహా మొత్తం 50 దేశాలకు చెందిన దాదాపు 150 మంది ప్లయర్స్ కైట్ ఫెస్టివల్‌లో పాల్గొంటారు. ఈ మూడు రోజులు ఎన్నో సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయి.. ఎవరైనా పాల్గొనవచ్చు. సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించేలా ఫెస్టివల్ ఉంటుంది. సంస్కృతిలో భాగమే ఈ పండుగలు. గ్రామాల్లో కూడా సంస్కృతి, సంప్రదాయాలు పెంపొందించేలా పెద్ద ఎత్తున ఇలాంటి కార్యక్రమాలు చేసుకోవాలి. తెలంగాణలోని ప్రాచీన కట్టడాలు, దేవాలయాలను పర్యటించాలి. తెలంగాణ టూరిజం అందుకు తోడ్పాటు అందిస్తుంది" అని మంత్రి జూపల్లి తెలిపారు.

## ట్రంప్ దోషే..కానీ శిక్ష లేదు..!



2లో

**వాషింగ్టన్ :** అమెరికా అధ్యక్షునిగా ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్‌కు హష్‌మనీ కేసులో 'షరతులు లేని డిశ్చార్జ్' శిక్ష విధించారు. ఈ మేరకు న్యూయార్క్ కోర్టు జడ్జి జువాన్ ఎం మెర్చన్ శుక్రవారం కీలక తీర్పు వెలువరించారు. ట్రంప్‌కు అన్ కండిషనల్ డిశ్చార్జ్ విధిస్తున్నట్లు ప్రకటించారు. అంటే అతను నేరస్థుడే అని నిర్ధారణ అయినా కూడా జైలు కానీ, జరిమానా కానీ ఎదుర్కోనవసరం లేదు. దీంతో దోషిగా నిర్ధారణ అయిన తొలి అమెరికా అధ్యక్షునిగా ట్రంప్ అపఖ్యాతి మూటగట్టుకున్నారు. ఈ నెల 20న ట్రంప్ అమెరికా నూతన అధ్యక్షునిగా బాధ్యతలు చేపట్టనున్న సంగతి తెలిసిందే. కాగా తన న్యాయవాదితో కలిసి ట్రంప్ వర్చువల్‌గా కోర్టుకు హాజరయ్యారు. తాను నిర్దోషినని, ఏ తప్పు చేయలేదని న్యాయమూర్తి ముందు ట్రంప్ పేర్కొన్నారు. ఇటీవల ఎన్నికల్లో తనకు లక్షలాది ఓటుల వచ్చాయని, పాపులర్ ఓటులో తానే విజయం సాధించానని చెప్పారు. ఏడు స్వింగ్ రాష్ట్రాల్లోనూ విజయం సాధించానన్నారు. ఈ కేసులో రాజకీయ కోణం ఉందని, తన ప్రతిష్టను దెబ్బతీసేందుకు ఇలా చేశారని చెప్పుకొచ్చారు. అంతకు ముందు న్యూయార్క్ న్యాయమూర్తి జారీ చేసిన ఆదేశాలను అడ్డుకోవాలంటూ ట్రంప్ సుప్రీంకోర్టును ఆశ్రయించినా..ఆయనకు అక్కడ ఎదురు దెబ్బ తగిలింది.

## కాకతీయ జూ పార్కు క్యాలెండర్, వెబ్ సైట్ ఆవిష్కరణ




వరంగల్‌లోని కాకతీయ జూ పార్క్ లో నాలుగు జాతుల జంతువులను మంత్రులు పొన్నం ప్రభాకర్ , కొండా సురేఖ విడుదల చేశారు. రెండు పులులు ,రెండు బైసన్ , హాఫ్ డీర్ ,బార్కింగ్ డీర్ లను విడుదల చేశారు. కాకతీయ జూ పార్క్ బ్రౌచర్, కేలండర్ ,వెబ్సైట్ ను మంత్రులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో శాసన మండలి డిప్యూటీ మేయర్ బండ ప్రకాశ్ , ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి,మేయర్ గుండు సుధారాణి ,కూడా చైర్మన్ ఇనగాల వెంకట్రామి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌కు మధ్య సమావేశం




2లో

**అమెరికా** అధ్యక్షుడిగా ఎన్నికైన డోనాల్డ్ ట్రంప్ గురువారం తనకు, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌కు మధ్య సమావేశం ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. "అతను కలవాలనుకుంటున్నాడు, మేం దానిని ఏర్పాటు చేస్తున్నాం" అని ట్రంప్ ఫ్లోరిడాలోని పామ్ బీచ్‌లోని తన మార్-ఎ-లాగో నివాసంలో రిపబ్లికన్ గవర్నర్‌లతో సమావేశానికి ముందు చెప్పారని రాయిటర్స్ తెలిపింది. సమావేశం ఎప్పుడు జరుగుతుందో ఆయన పేర్కొనలేదు. జనవరి 20న పదవీ బాధ్యతలు స్వీకరిస్తున్న ట్రంప్, కీవ్‌కు పదవీ విరమణ చేసే అధ్యక్షుడు జో బైడెన్ బేషరతుగా సహాయం చేయడాన్ని విమర్శించారు. తన ఎన్నికల సమయంలో, రష్యా, ఉక్రెయిన్‌లను త్వరగా చర్చలు పునఃప్రారంభించమని బలవంతం చేస్తానని ట్రంప్ వాగ్దానం చేశారు. అదనపు సైనిక, ఆర్థిక సహాయం అందించమని పాశ్చాత్య దేశాలకు ఆయన నిరంతరం చేసిన అభ్యర్థనలను ప్రస్తావిస్తూ ఉక్రెయిన్ నాయకుడు వ్లాదిమిర్ జెలెన్‌స్కీని "భూమిపై గొప్ప సేల్స్‌మ్యాన్" అని కూడా ఆయన అభివర్ణించారు.ట్రంప్ శాంతి కోసం స్పష్టమైన రోడ్‌మ్యాప్‌ను వెల్లడించనప్పటికీ, ప్రస్తుత ఫ్రంట్ లైన్‌లో సంఘర్షణను స్తంభింపజేయాలని ఆయన బ ృందం పరిశీలిస్తున్నటుఅట మీడియా నివేదికలు సూచిస్తున్నాయి.


# రెచ్చిపోతున్న ట్రంప్ మద్దతుదారులు

వీరంతా హెచ్-1బీ వీసా కార్యక్రమాన్ని వ్యతిరేకిస్తున్న వారే. భారత్‌పై విషం కక్కుతూ సాగుతున్న ఈ ప్రచారం వ్యవస్థీకృతంగా, ఓ పద్ధతి ప్రకారం జరుగుతుండడం గమనార్హం. ఎక్స్‌లో భారత్ వ్యతిరేక పోస్టుల సంఖ్య పెరుగుతోందని వాషింగ్టన్‌కు చెందిన సెంటర్ ఫర్ స్డడీ ఆఫ్ ఆర్గనైజ్డ్ హేట్ సంస్థ తెలిపింది. దీనికి సంబంధించిన నివేదికను గురువారం విడుదల చేశారు. గత సంవత్సరం డిసెంబర్ 22, ఈ నెల 3వ తేదీ మధ్య భారత్‌కు వ్యతిరేకంగా పెట్టిన 128 పోస్టులను ఎక్కువ మంది వీక్షించారని, షేర్ చేశారని ఆ సంస్థ తెలియజేసింది. ఈ నెల 3వ తేదీ నాటికి ఈ పోస్టులను 138.54 మిలియన్ల మంది చూశారు. వీటిలో 36 పోస్టులకు సంబంధించి ఒక్కో దానిని పది లక్షల మందికి పైగా చూడడం జరిగింది. ఈ పోస్టులు 85 ఖాతాల నుండి వచ్చాయి. వీటిలో మూడో వంతు ప్రీమియర్ ఖాతాలే. భారత్‌కు వ్యతిరేకంగా వివాదాస్పద, విద్వేషపూరిత, చట్టవిరుద్ధ, సంచలనాత్మక పోస్టులు పెడుతున్నారు. ఇక్కడ గమనించాల్సిన ముఖ్య విషయమేమంటే ఈ పోస్టులు ఎక్స్ నిబంధనలకు వ్యతిరేకంగా ఉన్నాయి. అయినప్పటికీ నేటికీ 125 పోస్టులు ఆ వేదికలో దర్శనమిస్తూనే ఉన్నాయి. వీటిలో ఎనిమిది పోస్టులను సమస్యాత్మకమైనవిగా చూపారు. నివేదికలో విశ్లేషించిన 85 పోస్టుల్లో కేవలం ఒక దానిని మాత్రమే తొలగించారు.

# ట్రంప్ దోషే..కానీ శిక్ష లేదు..!

హష్ మనీ కేసులో ట్రంప్ ఇప్పటికే దోషిగా తేలగా..గత నవంబరులోనే న్యూయార్క్ కోర్టు శిక్ష ఖరారు చేయాల్సివుంది. అదే సమయంలో అమెరికా నూతన అధ్యక్షుడిగా ట్రంప్ ఎన్నికయ్యారు. దీంతో తాను క్రిమినల్ విచారణ ఎదుర్కోకుండా రక్షణ ఉంటుందంటూ సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన తీర్పును ప్రస్తావిస్తూ ట్రంప్ న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. దీనిపై విచారణ జరిపిన కోర్టు శిక్షను నిరవధికంగా వాయిదా వేసింది. చివరకు ఆయనకు ఇందులో రక్షణ కల్పించే అవకాశాలు లేవంటూ తేల్చిన న్యూయార్క్ కోర్టు జనవరి 10న శిక్ష విధిస్తానంటూ ఇటీవల ఆదేశాలు జారీ చేసింది. ఈ క్రమంలోనే తాజా తీర్పు వెలువరించింది.

# 'ఇండియా' బ్లాక్ శాశ్వతం



**శ్రీనగర్:** ప్రతిపక్షాల కూటమి 'ఇండియా' వేదిక శాశ్వతమని జమ్మూకాశ్మీర్ మాజీ సీఎం, నేషనల్ కాన్ఫరెన్స్ (ఎన్సీ) అధ్యక్షుడు ఫరూక్ అబ్దుల్లా స్పష్టం చేశారు. ఈ వేదిక కేవలం ఎన్నికల్లో పోటీ చేయడం కోసమే కాదని తెలిపారు. దేశాన్ని బలోపేతం చేయడం, ద్వేషాన్ని తొలగించడం కోసమని చెప్పారు. 'ఇండియా' బ్లాక్‌లో భాగమైన ఆప్, కాంగ్రెస్ ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో పరస్పరం తలపడుతున్నాయి. ఈ కూటమికి చెందిన టీఎంసీ, శివసేన (యూబీటీ) వంటి పార్టీలు ఆప్‌కు మద్దతు ప్రకటించాయి. ఈ నేపథ్యంలో 'ఇండియా' వేదిక ఐక్యత, మనుగడపై ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. కేవలం లోక్‌సభ ఎన్నికల కోసమే అయితే ఈ వేదికను ముగించవచ్చని ఫరూక్ అబ్దుల్లా కుమారుడు, జమ్మూకాశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా సూచించారు.కాగా, ఈ పరిణామాల నేపథ్యంలో 'ఇండియా' వేదిక భవిష్యత్తు గురించి మీడియా అడిగిన ప్రశ్నకు ఫరూక్ అబ్దుల్లా సమాధానమిచ్చారు. ఈ వేదిక కేవలం ఎన్నికల్లో పోటీ చేయడం కోసం కాదని తెలిపారు. దేశాన్ని బలోపేతం చేయడం, ద్వేషాన్ని తొలగించడం కోసమని చెప్పారు. 'ఈ వేదిక శాశ్వతం. ఇది ప్రతి రోజు, ప్రతి క్షణానికి సంబంధించినది' అని అన్నారు. అయితే ఒమర్ అబ్దుల్లా ప్రభుత్వం కేంద్రంతో పోరాటం చేయదని తెలిపారు. రాష్ట్ర సమస్యలను పరిష్కరించడానికి కేంద్ర ప్రభుత్వంతో కలిసి పనిచేస్తుందని స్పష్టం చేశారు.

# కాలుష్య నియంత్రణ 'గాలి'కి

## ◈పర్యావరణవేత్తలు,నిపుణుల ఆందోళన



**న్యూఢిల్లీ :** భారత్‌లో గాలి కాలుష్యం తీవ్రమవుతున్నది. ముఖ్యంగా, ఉత్తర భారతదేశంలో చలికాలంలో గాలి నాణ్యత సూచీ (ఎక్యూఐ) ఆందోళనకరంగా ఉంటుంది. ఢిల్లీ, నోయిడాతో పాటు జాతీయ రాజధాని ప్రాంతం(ఎన్‌సిఆర్) నగరాలు, పట్టణాలు, ప్రాంతాల్లో ఈ పరిస్థితులు కనిపిస్తాయి. ఇక్కడ ప్రజలకు శ్వాస తీసుకోవటమూ ఇబ్బందిగానే ఉంటుంది. గాలి కాలుష్య నియంత్రణ కోసం కేంద్ర పర్యావరణ మంత్రిత్వ శాఖ నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రామ్ (ఎన్‌సిఎపి) కార్యక్రమాన్ని ప్రవేశపెట్టింది. ఇందులో భాగంగా దేశంలోని 131 నగరాలకు లక్ష్యాలను నిర్దేశించింది. 40 శాతం గాలి కాలుష్య తగ్గుదలను 2025-26 నాటికి తగ్గించాలని లక్ష్యంగా పెట్టింది. ఎన్‌క్యాప్ కింద 82 నగరాలు నేరుగా నిధులను పొందుతాయి. మిగిలిన 42 నగరాలు, పట్టణాలు మాత్రం 15వ ఆర్థిక సంఘం కింద నిధులను అందుకుంటాయి. 2019 నుంచి గతేడాది మే వరకు 131 నగరాలకు పైన తెలిపిన రెండు మార్గాల ద్వారా మొత్తం రూ.10,566 కోట్ల నిధులు అందాయి. ఇందులో 82 నగరాలకు గత ఐదేండ్లలో ఎన్‌క్యాప్ కింద 1615.47 కోట్ల నిధులు అందగా.. ఖర్చు చేసింది 1092 కోట్లు. ఢిల్లీ-ఎన్‌సిఆర్ నగరాల్లో మాత్రం గాలి కాలుష్యం తీవ్ర ఆందోళనకరంగా ఉన్నది. ఇక్కడ ప్రమాదకర స్థాయిలో గాలి కాలుష్యం నమోదవుతున్నది. గతనెలలో గాలి నాణ్యతా సూచీ (ఎక్యుఐ) 481గా నమోదై నిర్ఘాంతపర్చింది. ఇక్కడ గాలి కాలుష్యం దేశంలోని మిగతా నగరాలతో పోలిస్తే చాలా ఆందోళనకరంగా ఉన్నా.. నిధుల వినియోగం మాత్రం 40 శాతం కంటే తక్కువగా ఉండటం గమనార్హం. 131 నగరాలలో 55 మాత్రమే గాలిలో పిఎం10 సాంద్రతను 20 శాతం తగ్గించాయి. ఢిల్లీ కేవలం 14 శాతం తగ్గించటం గమనార్హం.

# పరువు నష్టం కేసులో రాహుల్ గాంధీకి బెయిల్



పరువు నష్టం కేసులో లోక్‌సభలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీకి పూణే కోర్టు బెయిల్ మంజూరు చేసింది. 2023 మార్చిలో లండన్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో వి.డి సావర్కర్‌ను ఉద్దేశించి రాహుల్ చేసిన వ్యాఖ్యలపై సావర్కర్ మనవడు సత్యకి సావర్కర్ పరువు నష్టం దావా దాఖలు చేసిన విషయం తెలిసిందే. శుక్రవారం ఈ కేసు విచారణకు రాహుల్ గాంధీ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరయ్యారు. రూ.25వేల పూచీకత్తు బాండ్‌పై పూణేలోని ఎంపి/ఎమ్మెల్యే న్యాయస్థానం బెయిల్ మంజూరు చేసింది. రాహుల్ గాంధీకి పూచీకత్తుగా కాంగ్రెస్ సీనియర్ నేత మోహన్ కోర్టు ముందు హాజరయ్యారు. అలాగే, ఈ కేసులో రాహుల్ హాజరు విషయంలో న్యాయస్థానం శాశ్వత మినహాయింపు కల్పించిందని ఆయన తరఫు న్యాయవాది మిలింద్ పవార్ వెల్లడించారు. ఈ అంశంపై తదుపరి విచారణ ఫిబ్రవరి 18కి వాయిదా వేసినట్లు తెలిపారు.

# కెనడా ప్రధాని ట్రూడో స్థానంలో

# మార్చి 9న కొత్త నాయకుడి ఎన్నిక

పార్టీ కొత్త నాయకుడే ప్రధాని కానున్నారు. కెనడా ప్రధానమంత్రి పదవి నుంచి తప్పుకుంటానని జస్టిన్ ట్రూడో ప్రకటించడంతో కొత్త ప్రధాని ఎన్నికకై అధికార లిబరల్ పార్టీలో కసరత్తు జరుగుతున్నది. ప్రధాని రేసులో ఐదుగురి పేర్లు వినిపిస్తున్నాయి. వీరిలో ప్రధాన పోటీదారుగా భారత సంతతికి చెందిన అనితా ఆనంద్ (57) ఉన్నారు. ప్రస్తుతం ఆమె కెనడా రవాణా శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. అనిత తల్లిదండ్రులు భారత్ నుంచి కెనడాకు వలస వెళ్లారు. కెనడాలోని నోవా స్కోటియాలో జన్మించిన అనిత పొలిటికల్ స్టడీస్, న్యాయవిద్యను పూర్తి చేసి టొరంటో యూనివర్సిటీలో విద్యా బోధన చేశారు. ప్రధాని పదవికి ఆమె పేరును పరిగణనలోకి తీసుకుంటున్నట్టు తెలుస్తున్నది. ఆమెతోపాటు భారతీయ మూలాలు కలిగిన ఎంపీలు జార్జ్ చాహల్, చంద్ర ఆర్యతోపాటు ఉప ప్రధాని క్రిస్టియా ఫ్రీలాండ్, ఆర్థికవేత్త మార్క్ కార్నే, సైతం ఈ పదవికి పోటీ పడుతున్నారు.

# రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌కు మధ్య సమావేశం

గురువారం విలేకరులతో మాట్లాడుతూ, క్రెమ్లిన్ ప్రతినిధి డిమిత్రి పెస్కోవ్ మాట్లాడుతూ, ట్రంప్-పుతిన్ సమావేశం కోసం మాస్కోకు "ఎటువంటి అభ్యర్థనలు అందలేదని" అన్నారు. "ట్రంప్ పదవీ బాధ్యతలు స్వీకరించే వరకు వేచి ఉండటమే మంచిది" అని పెస్కోవ్ అన్నారు. ట్రంప్ పదవీ స్వీకార దినోత్సవం తర్వాత 100 రోజుల్లోపు రష్యన్ , ఉక్రెయిన్ మధ్య ఒప్పందాన్ని కుదుర్చుకోగలడని కాబోయే ఉక్రెయిన్ రాయబారి కీత్ కెల్లాగ్ ఆశాభావం వ్యక్తం చేశారు. 2022లో రష్యా ఉక్రెయిన్‌లో సైనిక చర్యను ప్రారంభించినప్పటి నుంచి పుతిన్‌తో మాట్లాడకపోవడాన్ని కూడా ఆయన విమర్శించారు. 2022 వసంతకాలంలో మాస్కో, కీవ్ ల మధ్య చర్చలు విఫలమయ్యాయి. ఇరుపక్షాలూ అవాస్తవ డిమాండ్లు చేస్తున్నాయని ఒకరినొకరు నిందించుకున్నాయి. పుతిన్ ప్రకారం, ఉక్రెయిన్ బృందం రష్యా నిబంధనలలో కొన్నింటికి అంగీకరించింది, కానీ అకస్మాత్తుగా చర్చల నుంచి తప్పుకుంది. 2022లో రష్యా నిబంధనలకు అంగీకరించవద్దని పాశ్చాత్య దేశాలు కీవ్‌కు సలహా ఇచ్చాయని మాజీ సీనియర్ స్టేట్ డిపార్ట్ మెంట్ అధికారి విక్టోరియా నులాండ్ తరువాత వెల్లడించారు.

## 1.5 డిగ్రీల సెల్సియస్ దాటేశాం...!

# 2024 రికార్డుస్థాయిలో భూగోళ ఉష్ణోగతలు...!



**బ్రస్సెల్స్ :** భూగోళంపై 2024 సంవత్సరం అత్యంత అధిక ఉష్ణోగ్రతలను నమోదు చేసిన సంవత్సరంగా నిలిచింది. పైగా 1.5 డిగ్రీల సెల్సియస్‌ను అధిగమించరాదంటూ శాస్త్రవేత్తలు, పర్యావరణవేత్తలు పదే పదే చేసిన హెచ్చరికలను అధిగమించేసిన తొలి సంవత్సరంగా కూడా రికార్డులకెక్కింది. వాతావరణ సంక్షోభం వల్లనే ఉష్ణోగ్రతలు విపరీతంగా పెరుగుతున్నాయని, ఆధునిక మానవులు ఇంతవరకు ఎన్నడూ అనుభవించిన స్థాయిలకు చేరుకుంటున్నాయని యురోపియన్ యూనియన్ వాతావరణ పర్యవేక్షక సంస్థ కొపర్నికస్ క్లైమేట ఛేంజ్ సర్వీస్ (సి3ఎస్) శుక్రవారం పేర్కొంది. రికార్డులు నమోదు చేయడం ఆరంభించినప్పటి నుండి 2024లో ప్రతి నెలా కూడా అత్యంత వేడిగా వుండడం లేదా రెండో స్థానంలో వుండడం జరుగుతూ వచ్చిందని సి3ఎస్ డైరెక్టర్ కార్లో బంటెంపో మీడియాతో పేర్కొన్నారు. 2024లో భూగోళం సగటు ఉష్ణోగ్రతలు పారిశ్రామికీకరణ కాలం 1850-190నాటి కన్నా 1.6 డిగ్రీల సెల్సియస్ అధికంగా వున్నాయని తెలిపారు. అంటే మానవులు కాలుష్య కారక వాయువులను వెలువరించే శిలాజ ఇంధనాలను పెద్ద మొత్తంలో వినియోగించడానికి ముందుగా వున్న ఉష్ణోగ్రతల కంటే ఇవి ఎక్కువగా వున్నాయి. అయితే శాశ్వతంగా ఈ లక్ష్మణరేఖను ఉల్లంఘించినట్లు కాదని, కానీ ఆ ప్రమాదానికి చాలా దగ్గరగా వస్తున్నామని సి3ఎస్ పేర్కొంది. వాతావరణంలో కాలుష్య కారక వాయువులు పేరుకుపోవడం వల్లనే రికార్డు స్థాయిలో ఇలా ఉష్ణోగ్రతలు పెరగడానికి ప్రధమ కారణమని కొపర్నికస్‌లో వ్యూహాత్మక పర్యావరణవేత్త సమంతా బర్గెస్ వ్యాఖ్యానించారు. కాలుష్య వాయువుల వల్ల సముద్ర మట్టాలు కూడా పెరుగుతున్నాయని, హిమనదాలు కరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. మొత్తంగా గత పదేళ్ళు కూడా రికార్డుల పరంగా అత్యంత వేడిమిని నమోదు చేసిన సంవత్సరాలని బర్గెస్ పేర్కొన్నారు. అమెరికా శాస్త్రవేత్తలు కూడా తమ వాతావరణ డేటాను శనివారం ప్రచురించే అవకాశం వుంది. 2015లో దాదాపు 200 దేశాలు పారిస్‌లో సమావేశమై ఉష్ణోగ్రతలను 1.5డిగ్రీల కన్నా మించకుండా చూడాలని అంగీకారం కుదుర్చుకున్నాయి. కానీ ఆ లక్ష్యాన్ని సాధించే దిశగా ప్రపంచ దేశాలు ముందుకు సాగలేకపోతున్నాయి. ఈలోగా ప్రపంచవ్యాప్తంగా పలుచోట్ల వాతావరణ ముప్పులను ప్రజలు తీవ్రంగా ఎదుర్కొంటున్నారు. ఇవి ప్రధానంగా నిరుపేద దేశాలను దెబ్బతీస్తున్నాయి.

# ఎంఎస్‌పి, రుణమాఫీ కోసం ఐక్య పోరాటం



**న్యూఢిల్లీ:** పంటలకు కనీస మద్దతు ధర (ఎంఎస్‌పి), రైతులకు రుణమాఫీ కోసం ఐక్య పోరాటం కొనసాగిస్తామని సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కెఎం) నేతలు స్పష్టం చేశారు. మోడీ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లే ప్రయత్నంలో భాగంగా శుక్రవారం ఎస్‌కెఎం ప్రతినిధి బృందం ఖన్నౌరి సరిహద్దుకు చేరుకుంది. ఇక్కడ అమరణ దీక్ష చేస్తున్న రైతు నాయకులు జగ్జిత్ సింగ్ దల్లెవాల్‌ను పరామర్శించింది. దల్లెవాల్ నేతృత్వంలోని ఎస్‌కెఎం (నాన్ పొలిటికల్) గ్రూపును 15వ తేదీన పాటియాలాలో జరిగే రైతు సంఘాల సంయుక్త సమావేశానికి ఆహ్వానిస్తూ లేఖను అందచేసింది. పంజాబ్‌లోని మోగాలో గురువారం నిర్వహించిన కిసాన్ మహాపంచాయతీ నిర్ణయం ప్రకారం ఎస్‌కెఎం బృందం దల్లేవాల్‌ను పరామర్శించింది. చర్చలకు ఆహ్వానించింది. ఎస్‌కెఎం బృందంలో పి.కృష్ణ ప్రసాద్, జగ్బీర్ సింగ్ చౌహాన్, బల్బీర్ సింగ్ రాజేవాల్, రామిందర్ సింగ్ పాటియాలా, దర్శన్ పాల్, జోగిందర్ సింగ్ ఉన్నారు. 2020 ఉద్యమం తర్వాత కేంద్రం హామీ ఇచ్చిన కనీస మద్దతు ధర, వ్యవసాయ రుణ ఉపశమన పథకం, ఇతర హామీలను సాధించడానికి సమిష్టి ఆందోళన కొనసాగుతుందని నాయకులు విలేకరుల సమావేశంలో తెలిపారు.

# కేంద్ర పన్నుల్లో తెలంగాణ వాటా రూ. 3,637 కోట్లు

**న్యూఢిల్లీ :** కేంద్ర పన్నుల్లో రాష్ట్రాలకు వాటాల పంపిణీ కింద తెలంగాణ రాష్ట్రానికి రూ. 3,637 కోట్లు, ఆంధ్రప్రదేశ్‌కు రూ. 7,002.52 కోట్లను కేంద్ర ప్రభుత్వం విడుదల చేసింది. జనవరి నెలకు గానూ రాష్ట్రాలకు రావాల్సిన పన్నుల వాటా పంపిణీ నిధులను కేంద్ర ఆర్థిక శాఖ శుక్రవారం విడుదల చేసింది. ఇందులో భాగంగా దేశంలోని 28 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు గానూ రూ.1,73,030 కోట్లను విడుదల చేసినట్టు ఆర్థిక శాఖ వెల్లడించింది. మూలధన వ్యయాన్ని వేగవంతం చేసే ఉద్దేశం, రాష్ట్రాల అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు, సంబంధిత ఖర్చులను దృష్టిలో పెట్టుకొని అధిక మొత్తంలో నిధులు విడుదల చేసినట్టు స్పష్టం చేసింది. అయితే గత నెల డిసెంబర్ పన్నుల వాటా కింద రాష్ట్రాలకు కేంద్రం కేవలం రూ.89,086 కోట్లు విడుదల చేసినట్టు తెలిపింది. కాగా పన్నుల వాటాలో ఉత్తరప్రదేశ్‌కు అత్యధికంగా రూ. 31,039 కోట్లు దక్కాయి. ఆ తరువాత స్థానంలో బీహార్‌కు రూ.17,403 కోట్లు, మధ్యప్రదేశ్‌కు రూ. 13,582 కోట్లు, పశ్చిమ బెంగాల్‌కు రూ. 13,017 కోట్లను కేంద్రం విడుదల చేసింది. అత్యల్పంగా గోవాకు రూ.667 కోట్ల వాటాను పంపిణీ చేసింది. నిబంధనల ప్రకారం.. ఒక ఆర్థిక సంవత్సరంలో 14 వాయిదాల్లో కేంద్ర పన్నుల వాటాను రాష్ట్రాలకు పంపిణీ చేయొచ్చని తెలిపింది.

మన వెలుగు
MANA VELUGU TELUGU DAILY



# ముఖ్యమంత్రి రేవంత్ ఆదేశాలతోనే ఈ దాడి

## ◈ భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**యాదాద్రి :** భువనగిరి జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంపై కాంగ్రెస్ గుండాల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని, పరిపాలన చేతకాని ముఖ్యమంత్రి రేవంత్ ఆదేశాలతోనే కాంగ్రెస్ నేతలు ఈ భౌతిక దాడులకు తెగబడుతున్నారని భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు.



హోంమంత్రిగా కూడా ఉన్న ముఖ్యమంత్రి ఆదేశాలతోనే కాంగ్రెస్ గూండాలు రెచ్చిపోయి, ఇలాంటి దాడులకు తెగబడుతున్నారు. కాంగ్రెస్ చేసిన మోసాలపై జిల్లాపార్టీ అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి, మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి సంధించిన ప్రశ్నలకు సమాధానం చెప్పే ధైర్యం లేకే ఇలాంటి దిగజారుడు చర్యలకు పాల్పడ్డారన్నారు. నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలను నమ్మించి నయవంచన చేసిన మీ పాలనను ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు పెట్టడం.. పాలనా వైఫల్యాలను ఎత్తిచూపిన ప్రధాన ప్రతిపక్షంపై దాడులు చేయడమే ఇందిరమ్మ రాజ్యమా ? అన్నారు. పదేళ్లపాటు ప్రశాంతంగా కొనసాగిన తెలంగాణ రాష్ట్రం, ఈరోజు అరాచకాలకు చిరునామాగా మారిందని, దాడులు, గుండాగిరి తమ మార్కు పాలన అని కాంగ్రెస్ పార్టీ మరోసారి నిరూపించుకుంటుందన్నారు. ప్రతిపక్ష పార్టీల కార్యాలయాలపైన దాడులు చేయడం కాంగ్రెస్ పార్టీ అలవాటుగా మారిందన్నారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ప్రశాంతంగా ఉన్న తెలంగాణలో.. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే అరాచక శక్తులకు అడ్డూ అదుపూ లేకుండా పోయిందనీ, ఇందిరా రాజ్యం పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో గూండారాజ్యం చలాస్తుందన్నారు. చేతిలో రాజ్యాంగం పట్టుకుని ఫోజులు కొట్టే రాహుల్ గాంధీకి, రేవంత్ సర్కారు పాలనలో సాగుతున్న ఇలాంటి అప్రజాస్వామిక చర్యలు కనిపించడం లేదా అన్న కేటీఆర్, రాహుల్ గాంధీ ఇప్పటికైనా తమ హిపోక్రసీని కట్టిపెట్టి, గుండాల చేతిలో చిక్కిన తెలంగాణ కాంగ్రెస్ సర్కారును సరిదిద్దాలన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా అదుపుతప్పాయని చెప్పడానికి ఇంతకన్నా నిదర్శనం ఇంకేం కావాలన్నారు. ఎన్నుకున్న ప్రజలతోపాటు, ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తున్న బిఆర్ఎస్ కార్యకర్తలపై, నాయకులపై, పార్టీ కార్యాలయాల పైన దాడులు చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన బుద్ధి చెబుతారన్నారు. తెలంగాణలో ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ కార్యాలయానికే రక్షణ లేకపోతే ఇక రాష్ట్రంలో పరిశ్రమలకు, పెట్టుబడులకు, మారుమూల పల్లెల్లో నివసిస్తున్న పేద, బడుగు బలహీనవర్గాల ప్రజలకు రక్షణ ఎక్కడ ఉంటుందన్నారు. ఇలాంటి దాడులతో బీఆర్ఎస్ ఆత్మస్థయిర్యాన్ని దెబ్బతీయాలని చూడటం ముఖ్యమంత్రి అవివేకం అన్న కేటీఆర్, సమైక్యరాష్ట్రంలో ఇంతకన్నా వందరెట్ల అణచివేతను, నిర్బంధాన్ని, దాడులను తట్టుకుని నిలబడిన తెలంగాణ ప్రజల గుండెచప్పుడుగా బీఆర్ఎస్ నిలిచిందన్నారు. మా పార్టీ కార్యకర్తల జోలికి, కార్యాలయాల జోలికి వస్తే తగిన గుణపాఠం చెప్తామని హెచ్చరించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 60 లక్షల మంది బీఆర్ఎస్ కార్యకర్తలు కన్నెర్ర చేస్తే కాంగ్రెస్ నేతలు తెలంగాణ ప్రజాక్షేత్రంలో తిరగగలరా ? ఇలాంటి సంఘటనలు పునరావృతమైతే సహించే ప్రసక్తే లేదని హెచ్చరించారు. వెంటనే బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం పై దాడి చేసిన కాంగ్రెస్ గుండాలతో పాటు, వారి వెనుక ఉన్న కాంగ్రెస్ నాయకులను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. మీరెన్ని దాడులు చేసినా, ఎన్నిరకాల అక్రమ కేసులు బనాయించినా తెలంగాణ ప్రజల తరఫున ప్రశ్నిస్తూనే ఉంటాం.. ప్రాణాలను ఫణంగా పెట్టి సాధించుకున్న రాష్ట్రాన్ని కంటికి రెప్పలా కాపాడుకునేందుకు ఎంతటి త్యాగాలకైనా సిద్ధంగా ఉంటామని కేటీఆర్ తెలిపారు.

# విద్యార్థి కేంద్రిత విద్య లేదా స్టూడెంట్ సెంట్రిక్ ఎడ్యుకేషన్

ప్రాధాన్యతను ప్రచారం చేయడం, సృజనశీలతను ఆహ్వానించడం, విలక్షణ ఆలోచనలకు ఊతం ఇవ్వడం, సమ్మిళిత విద్యా విధానానికి పునాదులు వేయడం, నైపుణ్యాల పెంపుకు పట్టం కట్టడం, వ్యక్తిని మహత్తర శక్తిగా మార్చగలగడం నేటి విద్యా విధానానికి ఊపిరి కావాలి. విషయ పరిజ్ఞానానికి నైపుణ్యం తోడైతేనే వ్యక్తి ప్రతిభ దేశానికి దోహదపడుతుంది. నైపుణ్యం లేని విద్య సువాసన లేని పువ్వులాంటిదే అని గమనించి నేటి యువత విద్య, నైపుణ్యాలను సమాంతరంగా ఒట్టపట్టించుకోవాలి. జాతీయ విద్యా దినోత్సవ వేదికగా విద్య ప్రాధాన్యాన్ని వివరించే సదస్సులు/కార్యశాలలు, కమ్యూనిటీ కార్యక్రమాలు, రీడింగ్ హాబిట్‌ను పెంచడం, విద్యావేత్తలను గుర్తించడం, విద్యలో రాణించిన యువతను సన్మానించడం, విద్యార్థులకు విద్య ప్రాధాన్య అంశాల్లో పోటీలు నిర్వహించడం లాంటి పలు కార్యక్రమాలు నిర్వహించవచ్చు. నేటి ఆధునిక డిజిటల్ ఏఐ యుగంలో భారత ప్రభుత్వం విద్యా ప్రాధాన్యాన్ని గుర్తించి సర్వశిక్షా అభియాన్, డిజిటల్ ఇండియా ఇనిషియేటివ్, నూతన విద్యా విధానం-2000 లాంటి పలు కార్యక్రమాలను రూపొందించి అమలు చేస్తున్నారు. నేడు భారత్‌లో అక్షరాస్యత రేటు 77.7 శాతం మాత్రమే ఉన్నది.



మన దేశంలో అక్షరాస్యత రేటు కేరళలో అత్యధికంగా 96.9 శాతం, అత్యల్పంగా బీహార్‌లో 61.8 శాతం నమోదు అవుతున్నది. తెలంగాణలో 72.8 శాతం, ఆంధ్రప్రదేశ్‌లో 66.8 శాతం అక్షరాస్యత రేటు నమోదైంది. గ్రామీణ భారతంలో 73.5 శాతం, పట్టణ ప్రాంతాల్లో 87.7 శాతం అక్షరాస్యత నమోదు అవుతుండగా, పురుషుల్లో 84.7 శాతం, మహిళల్లో 70.3 శాతం నమోదు అవుతున్నది. ప్రపంచంలో 3వ అతి పెద్ద విద్యా వ్యవస్థ కలిగిన భారతంలో 56 కేంద్రీయ విశ్వవిద్యాలయాలు, 459 రాష్ట్ర యూనివర్సిటీలు, 126 డీమ్డ్ యూనివర్సిటీలు, 430 ప్రైవేట్ యూనివర్సిటీలు, 1.5 మిలియన్ల పాఠశాలలు ఉన్నాయి. పాఠశాల విద్యను 260 మిలియన్లు అభ్యసిస్తున్నారు. భారత ఉన్నత విద్యలో స్థూల నమోదు నిష్పత్తి 28.4 శాతంగా నమోదు అవుతున్నది. ప్రతి లక్ష జనాభాకు బీహార్‌లో 7 కళాశాలలు, తెలంగాణలో 59 కళాశాలలు ఉండగా దేశంలో సగటున 28 కళాశాలలు ఉన్నాయి. విద్యార్థి ఉపాధ్యాయ నిష్పత్తి అమెరికాలో 13:1, చైనాలో 20:1 ఉండగా భారత్‌లో మాత్రం 30:1గా ఉన్నది. దేశంలో 30 శాతం కళాశాలలు మాత్రమే గుర్తింపు పొందగా, 45 శాతం యూనివర్సిటీలు మాత్రమే గ్రేడ్స్ పొందాయి.ప్రపంచ అత్యుత్తమ 1000 యూనివర్సిటీల్లో భారత్‌కు చెందిన 91 యూనివర్సిటీలు మాత్రమే ఉండడం విచారకరం. భారత్‌లో విద్యా వ్యవస్థ కొంత వరకు గాడి తప్పినట్లు, నాణ్యతలకు తిలోదకాలిస్తూ, నైపుణ్య విద్యను గంగలో కలుపుతూ యువభారతం నిరుద్యోగంతో అసహనాన్ని వ్యక్తం చేస్తున్నది. గుణాత్మక విద్యను త్యాగం చేస్తూ పరిమాణాత్మక మెరుపులకే మురిసి పోతున్న భారతీయ విద్యా వ్యవస్థను పట్టాలపైకి తీసుకురావలసిన సమయం ఆసన్నమైంది. యువ భారతానికి డిజిటల్ మెరుగులు దిద్ది, నైపుణ్య బుద్ధులు నేర్పి అంతర్జాతీయ స్థాయి టెక్నోక్రేట్స్, సైంటిస్టులు, అధ్యాపకులు, పలురంగాల్లో శాసించగల మేధావులను తయారు చేసే నూతన గుణాత్మక విద్య విధానం కావాలని, ప్రభుత్వాలు ఆ దిశలో పటిష్ట అడుగులు వేయాలని కోరుకుందాం. అందరికీ జాతీయ విద్యా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.

# నారిశక్తి సత్తా చూపుదాం

## ◈మహారాష్ట్రలో తొలిసారిగా మహిళా రైతు రాష్ట్ర సదస్సు



**న్యూఢిల్లీ :** రైతు ఉద్యమాల్లో కీలకపాత్ర పోషిస్తున్న నారిశక్తి సత్తాను మరోసారి చూపుదామని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. ఏఐకేఎస్ మహారాష్ట్ర రాష్ట్ర కమిటీ నాసిక్ నగరంలోని కామ్రేడ్ గోదావరి పరులేకర్ హాల్‌లో మొట్టమొదటి మహిళా రైతు రాష్ట్ర సదస్సును నిర్వహించింది. 15 జిల్లాల నుంచి మొత్తం 515 మంది ప్రతినిధులు హాజరయ్యారు. థానే-పాలెర్ (155), అహ్మద్‌నగర్ (109), నాసిక్ (93) అనే మూడు జిల్లాల నుంచి రైతు మహిళల అతిపెద్ద సమీకరణ జరిగింది. కిసాన్ సభ జెండా ఎగురవేసిన అనంతరం ఏఐకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ఉమేష్ దేశ్‌ముఖ్ స్వాగతించారు. ఏఐకేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ అజిత్ నవాలే సమావేశం లక్ష్యాన్ని వివరించారు. ఇది ఐదుగురు సభ్యులతో కూడిన అధ్యక్షవర్గంతో మొత్తం మహిళల వేదికగా నిలిచింది. ఈ సదస్సును ఐద్వా ప్రధాన కార్యదర్శి మరియం ధావలే ప్రారంభించారు. మహిళా కిసాన్ అధికార్ మంచ్‌కి చెందిన సీమా కులకర్ణి సభలో ప్రసంగించారు. ఏఐకేఎస్ రాష్ట్ర కమిటీ సభ్యురాలు డాక్టర్ కవితా వారే 17 పాయింట్ల చార్టర్ ఆఫ్ డిమాండ్స్‌ను ప్రవేశపెట్టారు. రైతు సమస్యలపై సీఐటీయూ, ఐద్వా, ఎఐఏడబ్ల్యూయూ, ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ తదితర సంఘాల నుంచి 21 మంది మహిళా ప్రతినిధులు మాట్లాడారు. ఈ సదస్సులో సీఐటీయూ ఉపాధ్యక్షులు డాక్టర్ డీఎల్ కరాడ్, దహను నుంచి సీపీఐ(ఎం) ఎమ్మెల్యే వినోద్ నికోలే, సీఐటీయూ శ్రామిక మహిళా నాయకులు శుభ షమీమ్, ఆనంది అవఘాడే, ఐద్వా రాష్ట్ర అధ్యక్షురాలు నసీమా షేక్, డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి దత్తా చవాన్, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు సోమనాథ్ నిర్మల్ మాట్లాడారు. ఏఐకేఎస్ అధ్యక్షుడు డాక్టర్ అశోక్ ధావలే ముగింపు ప్రసంగం చేశారు. గ్రామీణ మహారాష్ట్ర అంతటా చార్టర్ ఆఫ్ డిమాండ్స్‌ను ప్రాచుర్యంలోకి తీసుకురావాలని, మహిళా రైతుల జిల్లా స్థాయి సమావేశాలను నిర్వహించాలని సదస్సు నిర్ణయించింది. డిమాండ్స్ చార్టర్‌లో హైలైట్ చేసిన అంశాలపై పోరాటాలు చేపట్టాలని పిలుపునిచ్చింది

# నైపుణ్య యువతే రేపటి భవిత!

దేశ ఘన చరిత్రను మార్చి రాయగలిగేది విద్యావేత్తలు మాత్రమే. దేశ, ప్రపంచ దశ దిశలకు మార్చగలిగే సామర్థ్యం విద్యావేత్తలతో ఉంటుంది. రేపటి సమాజ స్థితిగతులను నిర్ణయించే శక్తియుక్తులు నేటి విద్యావేత్తలు, శాస్త్రజ్ఞులకు మాత్రమే ఉంటుందని గత చరిత్ర ఏకరువు పెడుతున్నది. ప్రతి విద్యావంతుడు ఓ మహత్తర శక్తి అవుతాడు. మేధావి ఒక వ్యాప్తి కాదు, మేధో వ్యవస్థ. సమాజ గతిని మార్చగలిగే ధీరుడు విద్యావేత్త. విద్య లేని వాడు వింత పశువు అన్నారు పెద్దలు. కత్తి కన్న కలం గొప్పది దిగని కూజా విన్నాం. దేశాభివృద్ధిని విద్యావంతుల సంఖ్యతో ప్రమాణీకరించడం పరిపాటి అయ్యింది. వ్యక్తి, కుటుంబ, దేశ ప్రగతికి బాటలు వేయగలిగేది విద్య మాత్రమే. విద్యతో వివేకం తోడైతే ప్రపంచం మనకు సలాం కొడుతుంది. బుద్ధిలేని నిరక్షరాస్యుడి కన్న అనైతిక విద్యావంతుడు అతి ప్రమాదకరం. స్వతంత్ర భారత దేశంలో అత్యంత ప్రతిష్టాత్మక ఐఐటీలు, ఏఐసిటిఈ, ఐఐఎస్సి యూజిసి, వయోజన విద్య లాంటివి నెలకొల్పి దేశ యువతను అంతర్జాతీయ స్థాయిలో రాణించడానికి చక్కటి మార్గాన్ని వేశారు.



ఒక బాలిక లేదా యువతి ఒక తరగతి ఎక్కువగా చదివితే ఆవిడ భవిష్యత్తు ఆదాయం 20 శాతం వరకు పెరుగుతుందని పేర్కొనబడింది. మహిళ/బాలికల నిర్బంధ ఉచిత విద్యకు పెద్ద పీట వేసిన నాయకుల దార్శనికత కొనియాడదగింది. చదువు, నైపుణ్యాల ద్వారానే దేశ సంస్కృతి వారసత్వాలు వెలుగొందుతాయి నమ్మిన మేధావులు మనదేశంలో అనేకులు ఉన్నారు. విద్య ప్రయోజనాలలో వ్యక్తిత్వం వికాసం, ఆకర్షణీయ ఉద్యోగం, సమాజాన్ని జాగృత పరచడం, పేదరికాణి తరిమేయడం, అసమానతలను తొలగించడం, నాణ్యమైన జీవితాన్ని గడపడం, మానవీయ విలువలను జీర్ణించుకోవడం, సమాజంలో గౌరవాన్ని పొందడం, కుటుంబ అభివృద్ధికి దోహదపడడం, చక్కటి జీవనశైలిని పాటించడం, ఆలోచనల్లో విస్తృతి కలగడం,సంభాషనాచాతుర్యం, నాయకత్వ లక్షణాలు అలవడడం, శారీరక మానసిక సమతుల్యత సాధించడం, సన్మార్గంలో నడుస్తూ ప్రజలకు దిశ నిర్దేశనం చేయడం, సద్గుణాలను ఆకలింపు చేసుకోవడం, నైపుణ్యాలను వంటపట్టించుకోవడం, సరైన ప్రశ్నలకు ధీటైన సమాధానాలు ఇవ్వగలగడం, తార్కిక విశ్లేషణలు చేయగలగడం, ఆర్థిక ప్రగతి, సామాజిక చైతన్యం, సాంకేతిక విప్లవం, దేశాభివృద్ధిని కాంక్షించడం లాంటివి అనేకం ఉన్నాయి.

అలిశెట్టి కవిత 'రక్తరేఖ'లో ...
"నువ్వు ఉరిమి చూసినప్పుడు
ఊరంతా పాలేర్లే
వాళ్ళే
ఊరినించి తరిమికొడితే
నీ బ్రతుకంతా పల్లేర్లే"
అంటూ భూస్వాములను
హెచ్చరించడం,
అలాగే.."పుస్తకం లోంచి దులిపేసిన
అక్షరాల్లా లక్షకి లక్షలు దేశమంతా
నిరుద్యోగుల్కె నిండుకున్నారు" అంటూ
నిరుద్యోగం గురించి, తన కవిత్వంలో
ముక్కు సూటిగా, పదునుగా, ఘాటుగా,
విమర్శించిన భావావేశపు తీరు
తెలుగులో కవిత్వంలో బహు అరుదు.
""జలగాలు' 'బ్రహ్మ'జెముళ్ళూ
అవకాశవాది 'రూలుకర్రా'
'ఆరణాల కూలీ'
'పునాది'లేని 'భవనం' నాచారం
'సన్యాసులూ '
అంతర్గత కలహాలు, తరుచూ సీఎంల
మార్పులు...
ముఖ్యమంత్రులు ఎవరైనా,
అక్షరాలా అరాచకంలో మార్పుండదు"
అని చెపుతూ, కాసు, జలగం,
అంజయ్య, భవనం, చెన్నారెడ్డి,

ఎన్టీఆర్, నాదెండ్ల ఇలా ఆనాటి ముఖ్యమంత్రుల తీరు పైనా పెన్నును గురి పెట్టాడు. జగిత్యాలో ఉన్న సమయంలో అలిశెట్టి కవితలు రాయడం, పోస్టు చెయ్యడమే ప్రధాన కార్యక్రమంగా చేసుకున్నాడు. తాను అనుభవించిన పేదరికం, దగ్గర నుండి చూసిన అణగారిన వర్గాల బ్రతుకు వెతలకు కల్పించిన అక్షర రూపాలు సమ కాలీన కవులపై తీవ్ర ప్రభావం చూపాయి. మార్గ నిర్దేశనం చేశాయి. తన కవిత్వంలో మహిళల పట్ల ప్రేమ, ఆర్తిని కలగలిపడంతో పాటు, దళిత, ముస్లిం, చేనేత, గౌడ బతుకుల వెతలను, రైతు, కార్మికుడు, విద్యార్థి, ఇలా అందరి సమస్యలను కవితా అంశాలుగా చేసుకున్నాడు. గాడి తప్పుతున్న సమాజాన్ని, అడుగంటుతున్న మానవీయ విలువల్ని హృదయంతో చూసి, రక్తం రంగరించి రాశాడు. కవిత్వమంటే ఏమిటో తాను 1978లో ప్రకటించిన తొలి కవితా సంకనం 'ఎర్రపావురాలు'లో
"నా గుప్పిట్లో మండుతున్న
ఎన్నో గుండెలు
ఒక్కొక్కదాన్లో
దూరి, వాటిని చీరి,
రక్తాశ్రువులు ఏరి
పరిశీలిస్తాను నేను" అన్నాడు.
కుంచెని, కెమెరా లెన్సుని, కలాన్ని ఏకం చేసి తెలుగు కవితకు పుష్టి చేకూర్చాడు. రెండున్నర దశాబ్దాల కింద శరీరాన్ని త్యజించినా, ఆయన కవిత్వం మాత్రం గోడలపై నినాదాలై, వ్యాసాలకు మొదలు తుదలై, ప్రజల నోటి నుడికారమై నిరంతరం స్ఫురణకు వస్తూనే ఉంది. సమాజ మార్పుని ఆకాంక్షిస్తూ పేదరికానికి బలైన కవి. 'మరణం నా చివరి చరణం' కాదని, సమరమే తన అంతిమ చిరునామా అని ప్రకటించాడు. అందుకేనేమో ఈ అరుదైన కవి అలిశెట్టి పుట్టిన, గిట్టిన తేదీలు ఒకటే అయి, మళ్లీ మళ్లీ పుడుతూ సమాజ పరిస్థితులపై తాను రాసిన కవితల ద్వారా సమరం సాగిస్తూనే ఉన్నాడు. ఎందరికో స్ఫూర్తి ప్రదాతగా కొనసాగుతూనే ఉన్నాడు.

## తెలంగాణ సమరయోధుల పెన్షన్ మంజూరు కోసం ఎక్కని ప్రభుత్వ కార్యాలయం లేదూ

**జగిత్యాల ప్రతినిధి (మన వెలుగు) జనవరి 11 :** జగిత్యాల అర్బన్ మండలం మోతే గ్రామానికి చెందిన తునికి పెద్ద గంగారాం ఓ చిన్నకారి రైతు తనకు ఉన్న రెండు ఎకరాల పొలం చేసుకుంటూ జీవనం సాగిస్తుండేవాడు. కాగా అతనికి ఇద్దరు కుమారులు, ఒక్క కూతురు ఉండేవారు. గంగారాం చిన్నప్పటి నుంచే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాడాలని దీంతో తెలంగాణ రాష్ట్రంలోని నిరుద్యోగులకు ప్రతి ఒక్కరికి ఉద్యోగాలు రావాలని అందరు ఉన్నతస్థితిలో బ్రతకడానికి విలు ఉంటుందని అని అంటు ఉండేవాడని పలువురు తెలిపారు. తెలంగాణ పోరాట సాధన దిశగా ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్న, నిరాహార దీక్షలు, ధర్నాలు చేశాను, పాటలు, కవితలతో ఉద్యమంలో నా వంతు సహకారం అందించాను. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు అయ్యే వరకు వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామిని దర్శించుకొని తెలంగాణ రాష్ట్రం ప్రకటించేవరకు గుండు



గీయించుకొని గుండితోనే ఉంటానని ప్రతిజ్ఞ చేసి వచ్చానని, తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ప్రకటించే వరకు గుండుతోన్ ఉన్నానని పెద్ద గంగారాం తెలిపాడు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తరువాత గుండు దీక్ష విరమించానని, కావున తెలంగాణ సమరయోధుల పెన్షన్ మంజూరు అయ్యేలా చూడాలని గత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, అప్పటి నియోజవర్గ ఇన్చార్జి డా.సంజయ్ కుమార్, జగిత్యాల జిల్లా కలెక్టర్ కు, పలువురు జిల్లా ఉన్నతాధికారులకు పలుమార్లు వినతిపత్రాలు సమర్పించినప్పటికి పెన్షన్ మంజూరు కాలేదని పది సంవత్సరాలు గడిచిన ఇంకా పెన్షన్ మంజూరు కాకపోవడంతో వయస్సు మీద పడడంతో ఆరోగ్య పరిస్థితి సహకరించకా ఆర్థికఇబ్బందుల్లో కొట్టు మిట్టాడుతున్నానని పెద్ద గంగారాం బాధపడుతున్నాడు. గత ప్రభుత్వాలు కానికరించపోయిన ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం, జగిత్యాల నియోజవర్గ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, నియోజవర్గ నాయకులు ఇకనైనా స్పందించి తునికీ పెద్ద గంగారాంకి తెలంగాణ సమరయోధుల పెన్షన్ మంజూరు చేపించి తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులను కంటికి రెప్పలా కపాడుకుంటామని నిరూపించాలని పెద్ద గంగారాం కోరుతున్నాడు.

## కోరుట్లలో సామాజికవేత్త, ప్రాణదాత కటుకం గణేష్ కు ఘన సన్మానం

**జగిత్యాల ప్రతినిధి (మన వెలుగు) జనవరి 11 :** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణానికి చెందిన సామాజికవేత్త, రక్తదాన సంధానకర్త, ప్రాణదాత కటుకం గణేష్ కు ఏపీజే అబ్దుల్ కలాం అవార్డు పొందిన సందర్భంగా కోరుట్ల సరస్వతి శిశు మందిర్ ఆధ్వర్యంలో జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా అవార్డు గ్రహీత, ప్రాణదాత కటుకం గణేష్ కు కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ చేతుల మీదుగా ఘనంగా సన్మానం చేశారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కోరుట్ల ప్రాంతంలో 2007 సంవత్సరంలో




రక్తదాన ఉద్యమం ప్రారంభించి, నేటికి 17 సంవత్సరాలలో 4250 మంది రక్తదాతలతో రక్తాన్ని ఇప్పించిన కటుకం గణేష్ అభినందనీయుడని వారు పేర్కొన్నారు. ఒకప్పుడు రక్తం దొరకగా ఎంతోమంది ప్రాణాలు కోల్పోయిన సందర్భాలు ఉన్నాయని, ఇప్పుడు గత 17 సంవత్సరాల నుండి సామాజికవేత్త, రక్తదాన సంధానకర్త, ప్రాణదాత కటుకం గణేష్ రక్తదాన ఉద్యమాన్ని ప్రారంభించిన నుండి కోరుట్ల ప్రాంతంలోనే కాకుండా చుట్టుపక్కల ప్రాంతాలలో రక్తదానానికి కొదవ లేకుండా చూస్తున్న కటుకం గణేష్ ధన్యజీవని వారు పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాలను చేపట్టి ఇంకా మెరుగైన సేవలు అందించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, న్యాయవాది బొడ్ల శ్రీనివాస్, హరిస్మరణరెడ్డి, డాక్టర్ వేముల రవి కిరణ్, నీలి శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ టౌర్నమెంట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే

**బోథ్, (మన వెలుగు) జనవరి 11 :** బోథ్ మండలం పొచ్చరలో హనుమాన్ రెడ్డి యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టౌర్నమెంట్ ను ఎమ్మెల్యే అనిల్ జాధవ్ ముఖ్యఅతిథిగా హాజరయి స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులను పరిచయం చేసుకుని టాస్ వేసి టౌర్నమెంట్ ను ప్రారంభించారు. అనంతరం యువకులతో కలిసి కాసేపు క్రికెట్ ఆడారు. క్రికెట్ టోర్నమెంట్ కు తన వంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని పేర్కొన్నారు.

## శబరి యాత్రకు ఇరుముడిలతో అయ్యప్ప స్వాముల యాత్ర

**జగిత్యాల ప్రతినిధి (మన వెలుగు) జనవరి 11 :** కోరుట్ల మండల కేంద్రంలోని అయ్యప్ప దేవాలయంలో అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమం ఘనంగా జరిగింది. 70 రోజుల పాటు అయ్యప్ప స్వామి వారి మాల ధరించి దీక్ష చేపట్టిన స్వాములకు గురుస్వామి మల్లారెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఉదయం ఇరుముడి కట్టుకొని దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## వైభవంగా కుడారై వేడుకలు

**జగిత్యాల ప్రతినిధి (మన వెలుగు) జనవరి 11 :** ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా శనివారం కోరుట్లలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం కూడరై వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు నరసింహ స్వామి ఆధ్వర్యంలో ప్రత్యేకంగా తయారుచేసిన పాయసం 108 గంగాలములలో స్వామి వారికి నైవేద్యం సమర్పించారు. అనంతరం తిరుప్పావై సేవా కాలం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ఈవో విక్రం, జూనియర్ అసిస్టెంట్ నరసయ్య భక్తులు పాల్గొన్నారు.

## పెనుబల్లి కోదండ రామాలయంలో కూడార్రై ఉత్సవము

**ఖమ్మం,(మన వెలుగు) జనవరి 11 :** ఖమ్మం జిల్లా పెనుబల్లి కోదండ రామాలయంలో శనివారం ఉదయం 9-00 గంటలకు ఘనంగా కూడార్రై ఉత్సవము నిర్వహించారు. ఉదయం 8-00 గంటలకు కోవెలసేవ జరిగిన అనంతరం గోదా అమ్మవారికి రకరకాల పూలు, పండ్లు తీసుకొచ్చి సారె బహుకరించి 108 గిన్నెలతో పాయసం నివేదన చేశారు.

## డిప్యూటీ సీఎం పీ.ఏ కు వినతి పత్రం అందజేసిన ఆశా వర్కర్లు

**మధిర, (మన వెలుగు) జనవరి 11 :** ఖమ్మం జిల్లా మధిర మండలంలో గల ఆశా వర్కర్లు తమ న్యాయమైన సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని కోరుతూ శనివారం మధిర శాసన సభ్యులు, రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కార్యాలయ రాజేష్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మధిర మండల సిఐటియు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక సంఘ నేత కామ్రేడ్ మార్గం రాజలింగం మూడవ వర్ధంతి

**ఇబ్రహీంపట్నం (మన వెలుగు) జనవరి 11 :** మండల కేంద్రంలో శనివారం కమ్యూనిస్టు యోధుడు కార్మిక సంఘ నేత కామ్రేడ్ మార్గం రాజలింగం గారు మూడవ వర్ధంతి సభ ఇంటి సభ్యులు భార్య కుమారులు రఘునాథ్, రాజేశ్వర్ కమ్యూనిస్టు నాయకులు పార్టీ సీనియర్ నేత చెన్న విశ్వనాథం, సుతారి రాములు, ఎండి ఉస్మాన్ సమక్షంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసిఘనంగా నివాళులు అర్పించారు అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మార్గం రాజలింగం అడుగుజాడల్లో నడవాలని ఇబ్రహీంపట్నం మండలంలో రైతు సంఘాన్ని, వ్యవసాయ కార్మిక సంఘాన్ని, బీడీ కార్మిక సంఘాన్ని గ్రామ గ్రామాన



విస్తరించారు ఇల్లు లేని పేద వారికి ఇండ్లు, ఇళ్ల స్థలాలు ఇప్పించిన ఘనత వారిదని ఎర్రజెండాకు వన్నెతెచ్చారని కొనియాడారు ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు సాంబార్ మహేష్, దాసరి మనోహర్, రాంబాబు, రాధక్క తదితరులు పాల్గొన్నారు

## శభాష్ పోలీస్ కానిస్టేబుల్ ఉదార స్వభావానికి ప్రజల ప్రశంసలు

**కూకట్పల్లి (మన వెలుగు) జనవరి 11 :** తమది కరుడు గుండెలే కావు.. ఆపద వస్తే ఆదుకునే మంచి మనసు అని బాలానగర్ పోలీసు కానిస్టేబుల్ ఒకరు నిరూపించారు. బాలానగర్ పాట్రోల్ కార్ లో విధులలో ఉన్న కానిస్టేబుల్ కె. రవీందర్ ఉదార స్వభావానికి స్థానిక ప్రజలు షబాష్ అన్నారు. శనివారం ఉదయం విధులు నిర్వహిస్తుండగా డైల్ 100 కాల్ రాగ వెంటనే అక్కడికి చేరుకొని చూడగా ఓ బిక్షాటన చేసే వృద్ధుడు అపస్మారక స్థితిలోపడి







ఉన్నాడు. సమయస్ఫూర్తితో వ్యవహరించి కానిస్టేబుల్ కె. రవీందర్ వెంటనే బాటిల్ నీళ్లతో అపస్మారక స్థితిలో ఉన్న ఆ వృద్ధుని మొహం పై చెల్లి తట్టి లేపి ఆహారం అందించాడు. ఇది గుర్తించిన స్థానిక ప్రజలు ఆయన చేసిన సేవ చూసి ఆ వృద్ధుని పాలిట దేవుడిలా వచ్చావని ప్రశంసల జల్లు కురిపించారు. సమాచారం తెలుసుకున్న బాలానగర్ సీఐ నర్సింహా రాజు, ఎస్ఐలు రాంనారాయణ్, హాజీ మియా తోకలిసి కానిస్టేబుల్ రవీందర్, హెచ్.జి వీర స్వామిని షాల్వాతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా సీఐ నర్సింహా రాజు మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ కావాలన్నారు. పోలీసులు అందించే సేవలను ప్రజలకు విధిగా తెలియచేయాలన్నారు.

## గ్రామాల అభివృద్ధి యువతతోనే సాధ్యం

**ముధోల్ (మన వెలుగు) జనవరి 11 :** గ్రామాల అభివృద్ధి యువతతోనే సాధ్యమని తీన్మార్ మల్లన్న టీం జిల్లా అధ్యక్షులు గైని సాయి మోహన్ పేర్కొన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా యువతకు ప్రత్యేక పిలుపునిచ్చిన ఆయన, గ్రామాల సమగ్రాభివృద్ధి కోసం యువత నాయకత్వం వహించాలని తెలిపారు.తెలంగాణ ఉద్యమం విద్యార్థులు, నిరుద్యోగ యువత ద్వారా విజయవంతమై ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు దోహదం చేసిన చరిత్రను గుర్తుచేశారు. ఈ స్ఫూర్తితో యువత ఎలాంటి చెడు వ్యసనాలకు బానిస కాకుండా, రాజకీయ నాయకుల ప్రలోభాలకు లొంగకుండా గ్రామ అభివృద్ధి కోసం కృషి చేయాలని సూచించారు.ప్రతి గ్రామంలో యువత పెద్ద సంఖ్యలో స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసి యువశక్తి సామర్థ్యాన్ని నిరూపించాలని ఆయన పిలుపునిచ్చారు. తెలంగాణ తొలి, మలిదశ ఉద్యమంలో యువత పాత్ర అద్భుతమైందని, ఇకపై గ్రామీణ అభివృద్ధికి వారు కీలకంగా పనిచేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.



## రాజన్న సేవలో భక్తజనం

**మంచిర్యాల,(మన వెలుగు) జనవరి 11 :** దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి వారి సన్నిధానంలో శనివారం సంక్రాంతి సెలవులు ప్రారంభమైన నేపథ్యంలో భక్తులు అధిక సంఖ్యలు తరలించారు. దీంతో ఆలయం సందడిగా మారింది. ధర్మ దర్శనంలో భక్తులకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఆలయ అధికారులు పర్యవేక్షిస్తున్నారు. ముందుగా ధర్మగుండంలో స్నానాలు ఆచరించిన తర్వాత భక్తులు స్వామివారి ఇష్టమైన కోడె మొక్కులలో పాటు ఇతర మొక్కలు చెల్లించుకున్నారు.

## వడ్డే ఓబన్న చరిత్ర చిరస్మరణీయం

**వేములవాడ,(మన వెలుగు) జనవరి 11 :** తొలితరం స్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న చరిత్ర చిరస్మరణీయమని, వారి జీవితం అందరికీ ఆదర్శమని మంత్రి బండి సంజయ్ పేర్కొన్నారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో జిల్లా వెనుకబడిన తరగతుల అధికారి ఆధ్వర్యంలో నిర్వహించిన వడ్డే ఓబన్న 218వ జయంతి వేడుకలను శనివారం మంత్రి బండి సంజయ్, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ అఖిల్ మహాజన్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజల చేశారు.

## మున్సిపాలిటీ ప్రజలకు ముఖ్య సూచనలు చేసిన కమిషనర్

**పినపాక,(మన వెలుగు) జనవరి 11 :** మధిర మున్సిపాలిటీ ప్రజలకు మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్ శనివారం ముఖ్య సూచనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మెయిన్ రోడ్డు నందు ఉన్న హెూటల్స్, కిరాణా షాపులు, చికెన్ షాపులు, మెడికల్ షాపులు, ఫ్రైడ్ రైస్, మేకలు, గొర్రెలు పెంపకం వారు రోడ్డుకి ఇరువైపులా ఎవరైనా ఎటువంటి చెత్త వేసినచో వారికి 5000/- రూ జరిమానా రసీదు రాయబడునని తెలిపారు.

# తొలి ఎలక్ట్రానిక్ మాస్ మాధ్యమం

రేడియో అనేది విద్య స్థాయి, సామాజిక, ఆర్థిక స్థితి, లింగం వయస్సుతో సంబంధం లేకుండా ప్రపంచ వ్యాప్తంగా చాలా మందికి చేరే మాస్ మీడియా. కాంతి వేగ పౌనఃపున్యాలతో విద్యుత్ అయస్కాంత తరంగాలను మాడ్యులేషన్ చేయటం ద్వారా తీగల ఆధారము లేకుండా గాలిలో శబ్ద సంకేతాలను ప్రసారం చేయు ప్రక్రియను దూర శ్రవణ ప్రక్రియ అంటారు. ఇలాంటి ప్రసారాలను వినటానికి ఉపయోగించే సాధనాన్ని రేడియో అంటారు. సమాచారాల చేర వేత కోసం గతంలో చాలామంది చేసిన ప్రయోగాలన్నీ మార్కోనీ పరిశోధనలకు దోహద పడ్డాయి. బోలోనా విశ్వవిద్యాలయానికి చెందిన ప్రొఫెసర్ రీగ్ అధ్వర్యంలో ఇరవయ్యేళ్ళ యువకుడు "మార్కోనీ" కొన్ని నెలల పాటు కృషి చేశాడు. తల్లిదండ్రులతో బాటు నివసిస్తున్న తన ఇంటి పై అంతస్తు లోనే అతని ప్రయోగశాల ఉండేది. ఒకరోజు అర్ధరాత్రి సమయంలో తల్లిని నిద్రలేపి ఓ తమాషా చూపిస్తానని పైకి తీసుకెళ్ళాడు. ఒకచోట మోర్స్ కీ 12 అడుగుల దూరంలో ఎలక్ట్రిక్ బెల్ ని అమర్చాడు. కీని నొక్కినప్పుడల్లా గంట మోగడం ప్రారంభించింది. మధ్యలో



తీగలు లేకపోయినా గంట మోగటం ఆశ్చర్య పరిచింది. వైర్ లెస్ విధానం ద్వారా తొలి సంకేతాన్ని ప్రసారం చేసిన ఈ ప్రయోగం గొప్ప చారిత్రాత్మక సంఘటన అని చాలాకాలం తరువాత మార్కోనీ తల్లి గ్రహించ గలిగింది. మార్కొనీ క్రమంగా సంకేతాలు వెళ్ళగలిగే దూరాన్ని పెంచుతూ పోయాడు. ఓ చిన్న గుట్ట ఆవలిపైపు దాకా సంకేతాలు వెళ్ళగలిగాయి. సంకేతం ఆవలి వైపున చేరగానే దాన్ని గుర్తించానని తెలియ జేయడానికి గాను ఆయన తమ్ముడు గుట్టపై నిలబడి నాట్యం చేసేవాడు. క్రమంగా సంకేతాలను ఎక్కువ దూరం ప్రసరించేలా చేయడంలో మార్కోనీ కృతకృత్యు డయ్యాడు. 1898 వేసవిలో సముద్ర మద్యంలో జరిగిన పడవ పందేల గురించి ఎప్పటికప్పుడు వార్తలు పంపడానికి డబ్లిన్ వార్తా పత్రిక మార్కోనీని నియమించింది. ఆయన సముద్ర తీరంలో గ్రాహకాన్ని అమర్చి, వైర్ లెస్ ప్రసారిణిని ఓ పడవలో ఉంచుకొని బయలు దేరాడు. వార్తలను వైర్ లెస్ ద్వారా సముద్ర తీరానికి పంపితే, అక్కడి నుంచి వార్తా పత్రిక కార్యాలయానికి టెలిఫోన్ ద్వారా చేర వేశారు. వైర్ లెస్ ద్వారా పంపబడిన మొట్టమొదటి పత్రికా వార్త ఇదే. వేల్స్ రాకుమారుడు ఒకసారి విహార నౌకలో వెడుతూ వైట్ దీవుల కావల జబ్బు పడ్డాడు. కుమారుని ఆరోగ్య పరిస్థితిని ఎప్పటి కప్పుడు తెలుసు కోవాలని విక్టోరియా రాణి సంకల్పించింది. వెంటనే మార్కోనీని అభ్యర్థించగా అతడు వైర్ లెస్ పరికరాలను నెలకొల్పి, 16 రోజుల పాటు నిర్విరామంగా వార్తలను చేరవేసే ఏర్పాటు చేశాడు. మొత్తం 150 టెలిగ్రాంలు అటూ, యిటూ ప్రసారం చేయబడ్డాయి. 1909 లో రెండు పడవలు సముద్ర మద్యంలో ఢీ కొన్నాయి. వైర్ లెస్ ద్వారా తీరానికి సమాచారం వెంటనే అందించక పోయి ఉంటే 1700 మంది ప్రయాణీకులు మునిగిపోయే వారు. 1912 ఏప్రిల్ లో టైటానిక్ అనే ఓడ సముద్ర మద్యంలో ఓ మంచు కొండను ఢీకొంది. ఓడ మునిగి పోతుండగా అక్కడి ఆపరేటర్ వైర్ లెస్ ద్వారా %బూూ% సంకేతాలను అనేక సార్లు పంపించాడు. ఫలితంగా 700 మందిని రక్షించటానికి వీలైంది. 1907 లో బ్రిటిష్ నావికాదళానికి చెందిన ఓడలు ప్రపంచ పర్యటన చేస్తున్న సందర్భంగా జాతీయ గీతం వాద్యాలాపనను ఒక ఓడ నుండి మరో ఓడకి ప్రసారం చేసుకో గలిగారు. మొదటి ప్రపంచ యుద్ధ కాలంలో సముద్ర తీరం నుంచి 30 మైళ్ల దూరంలో ఉండే యుద్ధనౌకకు వైర్ లెస్ ద్వారా మార్కోనీ సందేశం పంపించ గలిగాడు. 1908 జనవరి 22న చాలా దూర ప్రాంతాలకు రేడియో సందేశాలను ఈఫిల్ టవర్ నుండి మొట్టమొదటిసారి ప్రసారం చేశారు. మార్కోనీ రేడియో ప్రసారానికి సంబంధించిన పరిశోధనల్ని అవిశ్రాంతంగా కొనసాగించాడు. లిస్బన్ వద్ద సముద్ర తీరంలో వైర్ లెస్ పరికరాల్ని అమర్చి 300 మైళ్ళ దూరం దాకా సంభాషణల్ని ప్రసారం చేయగలిగాడు. కొన్ని నెలల లోపే ప్రపంచంలో కెల్లా తొలి ప్రసార కేంద్రం పిట్స్ బర్గ్ లో స్థాపించ బడింది. అమెరికా అధ్యక్షుడిగా హార్డింగ్ ఎన్నికయ్యాడన్న వార్తను తొలి ప్రసారంలో ప్రకటించటంతో 1920 నవంబరు 2 వ తేదీన కార్యక్రమాలు ప్రారంభ మైనాయి. 1922 మే నెలలో 100 వాట్ల సామర్థ్యం గల రేడియో ప్రసార కేంద్రాన్ని లండనులో స్థాపించారు. 1922 నవంబరులో బ్రిటనులో ప్రసార హక్కులు గల ఏకైక సంస్థ బి.బి. సి. నవంబరు 14 నుంచి లండను కేంద్రం రోజువారీ ప్రసారాలు ప్రారంభించింది. అమెరికా బెల్ టెలిఫోన్ ప్రయోగ శాలల్లో పనిచేసే పరిశోధక బృందం తొలి ట్రాన్సిస్టర్ 1948 లో తయారు చేసింది. బాంబే ప్రెసిడెన్సీ రేడియో క్లబ్, ఇతర రేడియో క్లబ్‌ల కార్యక్రమాలతో బ్రిటిష్ రాజ్ సమయంలో జూన్ 1923 లో భారత దేశంలో ప్రసారం ప్రారంభమైంది. 1927 జూలై 23 న జరిగిన ఒక ఒప్పందం ప్రకారం, ప్రైవేట్ ఇండియన్ బ్రాడ్‌కాస్టింగ్ కంపెనీ లిమిటెడ్ (ఐబిసి) రెండు రేడియో స్టేషన్లను నిర్వహించడానికి అధికారం ఇచ్చింది: 1927 జూలై 23 న ప్రారంభమైన బొంబాయి స్టేషన్, కలకత్తా స్టేషన్ 1927 ఆగస్టు 26 న ప్రారంభమైంది. 1930 మార్చి 1 న కంపెనీ పరిసమాప్తిలోకి వెళ్లింది. ప్రభుత్వం ప్రసార సదుపాయాలను స్వాధీనం చేసుకుంది, 1930 ఏప్రిల్ 1 న రెండు సంవత్సరాల పాటు ప్రయోగాత్మక ప్రాతిపదికన ఇండియన్ స్టేట్ బ్రాడ్కాస్టింగ్ సర్వీస్ ను ప్రారంభించింది. 1936 జూన్ 8 న ఆల్ ఇండియా రేడియోగా మారింది. ఆకాశవాణి ప్రపంచం లోని అతిపెద్ద రేడియో ప్రసార వ్యవస్థలలో ఒకటి. దీని ప్రధాన కార్యాలయము కొత్త ఢిల్లీ లోని పార్లమెంటు వీధిలో భారత పార్లమెంటు ప్రక్కనే ఉన్న ఆకాశవాణి భవన్ లో ఉంది. ఆలిండియా రేడియో ప్రభుత్వ అధికారిక రేడియో ప్రసార సంస్థ. ఇది భారత ప్రభుత్వ సమాచార, ప్రసార యంత్రాంగ ఆధ్వర్యములో స్వయం ప్రతిపత్తి కలిగిన ప్రసార భారతి యొక్క విభాగము. దూరదర్శన్ కూడా ప్రసార భారతిలో భాగమే. దేశాభివృద్ధిలో ప్రభుత్వాధీంలో ఉన్న రేడియో, అన్ని రంగాలలోను సమాచారాన్ని ఇస్తూ దేశ సమగ్రతకూ, అభివృద్ధికి ఎంతగానో ఉపయోగ పడుతోంది. ఆల్ ఇండియా రేడియో సేవలు దేశ వ్యాప్తంగా 420 స్టేషన్లను కలిగి, దేశ విస్తీర్ణంలో దాదాపు 92%, మొత్తం జనాభాలో 99.19%కి చేరు కుంటున్నది. 23 భాషలలో, 179 మాండలికాలలో ప్రసారాలు జరుగు తున్నాయి.

# నెట్‌ఫ్లిక్స్‌లో విడుదలైన బ్లాక్ వారెంట్

మొత్తం మీద ఇవాళ 'బ్లాక్ వారెంట్' వెబ్ సిరీస్‌ను ఎంతోమంది నెట్‌ఫ్లిక్స్‌లో చూశారు. 'బ్లాక్ వారెంట్' వెబ్ సిరీస్ నెట్‌ఫ్లిక్స్ వేదికగా ఇవాళ (జనవరి 10) విడుదల అయింది. జైలు కేంద్రంగా సాగే ఈ కథలో బాలీవుడ్ ఐకాన్ దివంగత శశి కపూర్ మనవడు జహాన్ కపూర్ ప్రధాన పాత్రను పోషించారు. దీనికి విక్రమాదిత్య మోత్వానీ దర్శకత్వం వహించారు. సిధాంత్ గుప్తా, అనురాగ్ ఠాకూర్, పరంవీర్ సింగ్ చీమా కీలక పాత్రలు పోషించారు. ప్రముఖ జర్నలిస్ట్ సునేత్రా చౌదరి, తిహార్ జైలు మాజీ సూపరింటెండెంట్ సునీల్ గుప్తాలు కలిసి రాసిన 'బ్లాక్ వారెంట్ : కన్ఫెషన్స్ ఆఫ్ ఎ తిహార్ జైలర్' పుస్తకం ఆధారంగా ఈ వెబ్ సిరీస్‌ను తీశారు. వాస్తవిక గాథలను ఈ పుస్తకంలో పొందుపరిచారు. వాటినే కళ్లకు కట్టేలా 'బ్లాక్ వారెంట్' వెబ్ సిరీస్‌లో చిత్రీకరించారు. దీనికి సంబంధించిన ట్రైలర్‌ను జనవరి 3న విడుదల చేశారు. మొత్తం మీద ఇవాళ 'బ్లాక్ వారెంట్' వెబ్ సిరీస్‌ను ఎంతోమంది నెట్‌ఫ్లిక్స్‌లో చూశారు. వీరిలో పలువురు సోషల్ మీడియా వేదికగా తమదైన శైలిలో రివ్యూలు రాస్తున్నారు. వారి ప్రకారం.. బ్లాక్ వారెంట్ వెబ్ సిరీస్ పార్ట్ 1లో సునీల్ గుప్తా తిహార్ జైలులో పనిచేసిన తొలి నాలుగేళ్లలో జరిగిన సంఘటనల సమాచారం ఉంది. జైలులో ఉండే విధి విధానాలు, ఖైదీల సంక్షేమం కోసం అమలు చేసే సంస్కరణలు వంటి అంశాలను ఇందులో తెరకెక్కించినట్లు తెలిసింది. డైనమిక్ యంగ్ జైలర్ హోదాలో సునీల్ గుప్తా పాత్రలో జహాన్ కపూర్ చాలా బాగా నటించారనే టాక్




వినిపిస్తోంది. జైలులో ఖైదీల మధ్య జరిగే రాజకీయాలు, ఆధిపత్య పోరాటాలు, ఖైదీల మధ్య జరిగే ఘర్షణలు వంటి అంశాలు బ్లాక్ వారెంట్ వెబ్ సిరీస్‌లలో సవివరంగా చూపించబోతున్నారు. కరడుగట్టిన నేరస్తులను చూసిన తిహార్ జైలుతో ముడిపడిన స్టోరీ అంటే సహజంగానే అందరికీ ఆసక్తి కలుగుతుంది. అందుకే దీని వెబ్ సిరీస్‌లకు కూడా మంచి ఆదరణ లభించే అవకాశాలు ఉన్నాయి.

# కార్చిచ్చు మానవ తప్పిదమా...?

నూతన సంవత్సర వేడుకలతో పాటు క్రిస్మస్ పర్వదినాలను ఘనంగా జరుపుకొని సేదదీరుతున్న వేళ జనవరి 07, 2025 రోజున ప్రారంభమైన 'అణుబాంబు విస్ఫోటనం' లాంటి కార్చిచ్చు లేదా వైల్డ్‌ఫైర్ ఇప్పటికే ఐదు ప్రాంతాలను ఆక్రమించడం, 1.8 లక్షలకు పైగా ప్రజలను సురక్షిత స్థానాలకు లేదా శిబిరాలకు తరలించడం, మరో 2 లక్షల ప్రజలకు సురక్షిత ప్రాంతాలకు తరలించడానికి హెచ్చరికలు జారీ చేయడం, ఇప్పటికే కనీసం ఆరుగురు అగ్నికి ఆహుతి కావడం, లెక్కకు మించి గాయాలపాలు కావడం, వేల ఇండ్లు కాలి బూడిద కావడం, అనేక లక్షల ఇండ్లకు విద్యుత్తు సరఫరా నిలిచిపోవడం, అత్యంత సంపన్నుల అద్దాల మేడలు సహితం మంటల్లో కుప్పకూలడం, వేగంగా విస్తరిస్తున్న కార్చిచ్చు నేటికీ అదుపులోకి రాకపోవడంతో అమెరికాతో పాటు ప్రపంచ మానవాళి తమ సంతాపాలను, సహానుభూతులను ప్రకటించడం జరుగుతోంది. తొలుత 'పాలిసేడ్స్' ప్రాంతంలో మొదలైన చిన్న కార్చిచ్చు నేడు దాదాపు 18,000 ఎకరాలకు



విస్తరించడంతో ఆస్తి, ప్రాణ నష్టాలు అధికంగా నమోదు అవుతున్నాయి. 'ఈటన్' ప్రాంత కార్చిచ్చులు 13,000 ఎకరాలకు, 'హర్స్ట్' ప్రాంత కార్చిచ్చులు 700 ఎకరాలకు, 'లిడియా' ప్రాంత కార్చిచ్చులు దాదాపు 500 ఎకరాలకు, 'కెన్నెత్' ప్రాంత కార్చిచ్చులు 800 ఎకరాలకు, 'సన్‌సెట్' ప్రాంత కార్చిచ్చులు 60 ఎకరాలకు విస్తరించి అదుపు చేయలేని నిస్సహాయ స్థితికి అమెరికన్ యంత్రాంగం చేరింది. కాలిఫోర్నియా ప్రాంతంలో కార్చిచ్చులు తరుచుగా ఎగిసిపడడానికి సహజ ప్రకృతి ప్రకోపంతో పాటు మానవ తప్పిదాలు కూడా కారణం అవుతున్నాయి. ప్రతికూల వాతావరణ మార్పులతో సగటు ఉష్ణోగ్రతలు పెరగడం, భూ ఉపరితలం పూర్తిగా ఎండలకు ఎండుతూ పొడిబారడం జరుగుతోంది. 2023-24 ఏడాది అత్యంత వేడి కలిగిన వడ గాలులను చవిచూసాయి. అటు తీవ్రమైన వడగాలులు, ఇటు పచ్చదనం ఎండిపోయి పొడిబారడంతో అగ్నికి ఆజ్యం పోసినట్లు కార్చిచ్చు వేగంగా ఇతర ప్రాంతాలకు విస్తరిస్తూ, అగ్నిమాపక సిబ్బంది ప్రయత్నాలకు సహితం లొంగడం లేదు. ప్రతికూల వాతావరణ మార్పుల కారణంగా కార్చిచ్చులు గంటకు 70 మైళ్ల వేగంతో వీస్తున్న వడగాలులు తోడవడం, అడవుల్లో ఎండిపోయిన వృక్ష సంపదకు మంటలు సులభంగా వ్యాప్తి చెందడానికి ఊతం ఇవ్వడం, కరువుకాటకాలు వెంటాడడం, గాలిలో తేమ తగ్గడం, వర్షపాతం సగటు కన్న చాలా తక్కువగా నమోదు కావడం, ఉష్ణోగ్రతలు అతిగా రికార్డు కావడం, అటవీ ప్రాంతాలకు దగ్గరగా అర్బన్ కాలనీలు నిర్మింపబడడం (వైల్డ్‌ల్యాండ్-అర్బన్ ఇంచర్‌ఫేజ్) లాంటి పలు కారణాలతో నేటి కార్చిచ్చు ప్రభావంతో తీవ్రమైన నష్టం వాటిల్లుతున్నది. సాధారణంగా మే-అక్టోబర్ వరకు కనిపించే కార్చిచ్చులు నేడు ఏడాది కాలం పాటు కనిపించడం రాబోయే ప్రమాదానికి హెచ్చరికగా తీసుకోవాలి. ఈ సీజన్లో తక్కువగా కనిపించే కార్చిచ్చులు నేడు తీవ్ర స్థాయిలో ఎగిసి పడడంతో అమెరికన్లు సహితం ఆశ్చర్యపోతూ, నిస్సహాయంగా చూస్తూ నిలబడవలసి వస్తున్నది. 2020-21లో నమోదైన కార్చిచ్చుల ఫలితంగా ఇప్పటికే దాదాపు 7 లక్షల హెక్టార్ల ప్రాంతం కాలి బూడిదగా మారిపోతూ బిలియన్ డాలర్ల ఆస్తి నష్టమై కాకుండా ప్రాణ నష్టం కూడా చవి చూడడం గమనించారు. కార్చిచ్చుల ప్రభావం కాలిఫోర్నియా ప్రాంతానికే పరిమితం కాలేదని గమనించాలి. ప్రపంచవ్యాప్తంగా పలు సందర్భాల్లో అనేక దట్టమైన కారడవులు అడవులు అగ్నికి ఆహుతి కావడం చూసాం. వాతావరణ మార్పులతో ప్రతి ఏడాది సగటు ఉష్ణోగ్రతలు క్రమంగా పెరగడం, వర్షపాతం తగ్గడం, వడగాలులు వీచడం, గాలిలో తేమలు తగ్గడం లాంటి పలు కారణాలతో రోజు రోజుకు ప్రపంచ దేశాలు కార్చిచ్చుల రూపంలో అగ్ని ప్రమాదాలకు దగ్గర అవుతున్నట్లు నిపుణులు విశ్లేషిస్తున్నారు. వాతావరణ ఉష్ణోగ్రతలు పెరిగిన కొద్దీ కార్చిచ్చుల ప్రమాదాలు కూడా పెరుగుతున్నాయి. నేడు అభివృద్ధి పేరుతో అభివృద్ధి చెందిన దేశాలు విడుదల చేస్తున్న విచక్షణారహిత కార్బన్ ఉద్గారాలతో వాతావరణ ఉష్ణోగ్రతలు క్రమంగా పెరగడం, కార్చిచ్చులను ఉసిగొల్పడం కొనసాగుతున్నది. ఎవరు తీసిన గోతిలో వారే పడుతున్నారు.

# డాకు మహారాజ్ ఘన విజయం సాధిస్తుంది

అఖండ, వీరసింహారెడ్డి, భగవంత్ కేసరి వంటి వరుస ఘన విజయాల తరువాత గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ మరో వైవిధ్యభరితమైన చిత్రం 'డాకు మహారాజ్'తో అలరించబోతున్నారు. బ్లాక్ బస్టర్ దర్శకుడు బాబీ కొల్లి ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య భారీ బడ్జెట్ తో 'డాకు మహారాజ్'ను నిర్మించారు. తమన్ సంగీతం అందించిన ఈ చిత్రంలో ప్రగ్యా జైస్వాల్, శ్రద్ధా శ్రీనాథ్ కథానాయికలు. బాబీ డియోల్, ఊర్వశి రౌతేలా, చాందిని చౌదరి కీలక పాత్రలు పోషించారు. సంక్రాంతి కానుకగా ఆదివారం 'డాకు మహారాజ్' చిత్రం



ప్రపంచ వ్యాప్తంగా భారీస్థాయిలో విడుదల కానుంది. ఈ నేపథ్యంలో చిత్ర బృందం శుక్రవారం రాత్రి హైదరాబాద్ లో ప్రీ రిలీజ్ వేడుకను నిర్వహించింది. ఈ సందర్భంగా 'డాకు మహారాజ్' రిలీజ్ ట్రైలర్‌ను విడుదల చేశారు. ఇటీవల విడుదలైన థియేట్రికల్ ట్రైలర్ కు ప్రేక్షకుల నుంచి విశేష స్పందన లభించింది. ముఖ్యంగా విజువల్స్ అద్భుతంగా ఉన్నాయనే పేరు వచ్చింది. ఇక ఇప్పుడు రిలీజ్ ట్రైలర్ అంతకుమించి అనేలా ఉంది. 'వాడి ఒంటి మీద పదహారు కత్తి పోట్లు, ఒక బుల్లెట్ గాయం.. అయినా కిందపడకుండా అంత మందిని నరకాడం అతను మనిషి కాదు, వైల్డ్ యానిమల్' అనే డైలాగ్ తో బాలకృష్ణ పాత్ర ఎంత శక్తివంతంగా ఉండబోతుందో తెలిపారు. అదిరిపోయే యాక్షన్ సన్నివేశాలు, కట్టిపడేసే భావోద్వేగాలతో అన్ని వర్గాల ప్రేక్షకులు మెచ్చేలా ఈ చిత్రాన్ని రూపొందించారని రిలీజ్ ట్రైలర్‌తో మరోసారి స్పష్టమైంది. ప్రీ రిలీజ్ వేడుకలో గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ మాట్లాడుతూ "అఖండ, వీరసింహారెడ్డి, భగవంత్ కేసరి సినిమాల్లో నేను పోషించిన పాత్రలు ప్రేక్షకులను అలరించాయి.

# ఒక పథకం ప్రకారం ట్రైలర్ విడుదల

143, బంపర్ ఆఫర్ లాంటి చిత్రాలతో ప్రామిసింగ్ హీరో అనిపించుకున్న సాయిరాం శంకర్ నటిస్తున్న మరో విభిన్న చిత్రం 'ఒక పథకం ప్రకారం'. ఈ సినిమా ట్రైలర్‌ని విడుదల చేశారు. 'ఓ మంచివాడి లోపల ఒక చెడ్డవాడు ఉంటాడు, ఓ చెడ్డవాడి లోపల చెడ్డవాడు మాత్రమే ఉంటాడు' అనే వాయిస్ ఓవర్‌తో మొదలవుతూ క్రైం, మర్డర్ కథనాలను చూపిస్తూ హీరోనే విలనా అనే సందేహంపై ముగించడం ఆసక్తికరంగా ఉంది. దర్శకుడు వినోద్ కుమార్ విజయన్




ఈ చిత్రాన్ని తన వినోద్ విహాన్ ఫిలిమ్స్ బ్యానర్‌తో పాటు గార్లపాటి రమేష్ విహారి సినిమా హౌస్ ప్రైవేట్ లిమిటెడ్ బ్యానర్‌పై సంయుక్తంగా నిర్మించారు. ఈ సందర్భంగా దర్శక నిర్మాత వినోద్ కుమార్ విజయన్ మాట్లాడుతూ "ఇదొక విభిన్నమైన కథ. అడ్వకేట్ పాత్రలో సాయిరాం శంకర్, పోలీసు పాత్రలో సముద్రఖని నటన పోటాపోటీగా ఉంటుంది. ఊహించని మలుపులతో ఉత్కంఠభరితంగా తీసుకెళ్ళే క్రైం, మిస్టరీ కథనాలతో ఆద్యంతం కట్టిపడేస్తుంది. రాహుల్ రాజ్, గోపి సుందర్ పాటలు - స్కోర్ అద్భుతంగా వచ్చాయి. చిత్రానికి సంబంధించిన అన్ని పనులు పూర్తి చేసుకుని ఫిబ్రవరి 7న గ్రాండ్ రిలీజ్ చేయడానికి సిద్ధమవుతున్నాం" అని అన్నారు.

TEL:T/TG/2024/0814
మన వెలుగు
ప్రతి వార్త ప్రజల వైపు తెలుగు దినపత్రిక
MANA VELUGU TELUGU DAILY



# సాహితీ సూరీడు అలిశెట్టి ప్రభాకరుడు



అక్షర రూపం దాల్చిన ఒక్క సిరా చుక్క లక్ష మెదళ్లకు కదలిక' అన్న మహాకవి కాళోజి మాటలు, శ్రీశ్రీ తరువాత అంత ఎక్కువగా 'కోట్' అయిన కవిత్వాన్ని సొంతం చేసుకున్న అలిశెట్టి ప్రభాకర్ కలం నుండి జాలువారి,హృదయాలను కదిలించే కవితాక్షరాలకు సరిగ్గా సరిపోతాయి. అలిశెట్టి ప్రభాకర్ అనేది నిజానికి వ్యక్తి పేరు కాదు. అగ్ని జ్వాలా మయమైన కవితా శక్తి పేరు. ...ఉప్పొంగే భావావేశానికి మామూలుగా కవులు అక్షరాలను అద్దితే, అలిశెట్టి కవితకు తన చెమటను, ఆపై రక్తాన్ని అద్దాడు. ఊపిరిని ఫణంగా పెట్టి అక్షరానికి ప్రాణ ప్రతిష్ట చేశాడు. సామాజిక సమస్యలపై కలంతో పోరాడి, తన పోరాట మాధ్యమం కవిత్వమే అని భావించి, కెమెరా కన్ను...కుంచె గన్ను...కవాతు పెన్నుల ఏకీకరణతో, కవిత కోసమే బతికాడు. కవిత కోసమే ప్రాణాలిచ్చాడు. కుటుంబ పోషణార్ధం ఫోటోగ్రఫీ వృత్తిని ఎంచుకున్నప్పటికీ, తాను జీవించ డానికి కవిత్వాన్నే ఆహారంగా తీసుకుని, మరణానికి భయపడక, పరిస్థితులలో రాజీ పడలేక, ఆశయాల కోసం దేహాన్నే ఫణంగా పెట్టి అమారుడైనాడు అలిశెట్టి. అలిశెట్టి కవిత్వం ఒక్కసారి చదివితే చాలు, నిద్రాణంగా ఉన్నవాణ్ని సైతం నినాదమై మేల్కొల్పుతుంది. అలిశెట్టి ప్రభాకర్ నేటి జిల్లా కేంద్రమైన జగిత్యాలలో 1956 జనవరి 12 న పుట్టాడు. అలిశెట్టికి ఏడుగురు అక్కా చెల్లెళ్ళు, ఇద్దరు అన్నదమ్ముళ్ళు గల పెద్ద కుటుంబంలో జన్మించగా, తండ్రి ఆకస్మికంగా మరణంతో 11 ఏళ్ల వయసులో ప్రభాకర్ కుటుంబ పోషణ బాధ్యతలు స్వీకరించాడు. ఆదర్శాలకు అనుగుణంగా పేదరాలయిన 'భాగ్యం' ను పెళ్ళి చేసుకొన్నారు. జీవిక కోసమే తప్పా, ఏనాడు సంపాదన కొరకు ఆరాటపడని మనిషి. తన కళ ప్రజల కోసమే అని చివరి వరకు నమ్మాడు. చిత్రకారుడిగా, ఫోటో గ్రాఫర్‌గా వృత్తి జీవితాన్ని కొనసాగిస్తూనే, కవిగా ఎదిగాడు. జగిత్యాల, కరీంనగర్, ఆపై1982 లో హైదరాబాదుకు మకాం మార్చాడు. ఆంధ్రజ్యోతి దినపత్రికలో ఆరేళ్ళ పాటు సీరియల్‌గా, సిటీ లైఫ్ పేరుతో హైదరాబాద్ నగరం కవితా వస్తువు గా, మినీ కవిత్వం రాశాడు. తన కవిత్వంతో పాఠకుల్లో ఆలోచనాదృక్పథాన్ని, సామాజిక చైతన్యాన్ని పెంపొందించిన అతి కొద్ది మంది కవుల్లో అలిశెట్టి ఒకడు. క్షయ బారిన పడి 1993 జనవరి 12న మరణించాడు. ఆయన మొదట చిత్రకారుడిగా జీవితాన్ని ప్రారంభించాడు. ప్రారంభంలో పత్రికలకు పండుగలు, ప్రకృతి, సినీనటుల బొమ్మలు వేసేవాడు. సిరిసిల్లలో రాం ఫోటో స్టూడియోలో ఫోటోగ్రఫీ నేర్చుకొని, 1975 లో జగిత్యాలలోని సొంత ఇంట్లో "పూర్ణిమ" స్టూడియో ప్రారంభించాడు. కరీంనగర్‌లో స్టూడియో "శిల్పి" (1979), హైదరాబాద్లో స్టూడియో "చిత్రలేఖ" (1983) పేర్లతోనూ స్టూడియోలు నడిపి ఫోటో గ్రాఫర్‌గా జీవితాన్ని గడిపాడు.జగిత్యాలలో "సాహితీ మిత్ర దీప్తి సంస్థ" పరిచయంతో కవిత్వ రంగంలో ప్రవేశించాడు.పేదరికం, ఆకలితో సహవాసం చేయడాన్ని అలవాటు చేసుకున్నాడు. నిరుద్యోగం, నగర జీవితం గురించి కవితలు అల్లాడు. మెజారిటీ ప్రజల బాధలూ, గాధలే తన కవిత్వానికి ముడి సరుకని చెప్పుకున్నాడు. 'గొర్రె మందతో నడిచేకంటే.. చీమల బారులో చేరితే మేలు' అనే భావించాడు. 1974లో ఆంధ్ర సచిత్ర వారపత్రికలో వచ్చిన పరిష్కారం అచ్చులో కనిపించిన అలిశెట్టి మొదటి కవిత. ఎర్ర పావురాలు (1978) అచ్చైన ఆయన మొదటి కవితా సంకలనం. ఆంధ్రజ్యోతి దినపత్రికలో ఆరేళ్ళ పాటు సీరియల్‌గా "సిటీ లైఫ్" పేరుతో హైదరాబాద్ నగరంపై రాసిన "మినీ కవితల"తో ప్రఖ్యాతి పొందాడు. సామాజిక చైతన్యమే ధ్యేయంగా కవిత్వం రాశాడు. ఎర్ర పావురాలు (1978), మంటల జెండాలు (1979), చురకలు (1981), రక్త రేఖ (1985), ఎన్నికల ఎండమావి (1989), సంక్షోభ గీతం (1990), సిటీ లైఫ్ (1992), తదితర ప్రసిద్ధ కవితలు అచ్చులో వచ్చాయి. తను శవమై../ఒకరికి వశమై.../తనువు పుండై.../ఒకడికి పండై../ఎప్పుడూ ఎడారై.../ఎందరికో ఒయాసిస్సై..'లో ఉన్నవి మొత్తం పన్నెండు పదాలే. సెక్స్ వర్కర్ల దయనీయ స్థితి గురించి రాసిన అలిశెట్టి కవిత అల్ప పదాలలో అనల్ప భావాలను అద్దుకుని, సుప్రసిద్ధమైనది. వేశ్యల గురించి ప్రస్తావన వచ్చిన అనేక సందర్భాలలో అనేక మందిచే ఉదహరింపబడిన కవిత. హృదయ త్రాసు కవిత ఆయనకు కవిగా మంచి పేరు తెచ్చినదే. ఉదహరింపు కవితలో ... ప్రతిభలేకపోతే జీవితం వ్యర్థం అని, సాధన చేస్తేనే బండ శిల్పంగా మారుతుందని, కాలానికి వదిలేయకుండా ప్రయత్నం చేయాలని, చిన్న కవితలో ఎంతో అందంగా చెప్పాడు ప్రభాకర్. జీవితం అనే మినీ కవితలో మనిషి ప్రకృతిని చూసి ఎంతో నేర్చుకోవలసినది ఉందంటాడు. చిన్న విత్తనం నుంచి బయటకు వచ్చిన మొక్క, మానుగా మారి కొమ్మలు, రెమ్మలతో శాఖోపశాఖలుగా విస్తరిస్తుంది. ఆకాశం అంత ఎత్తును చూస్తుంది. అంతేకాదు, తాను సమాజానికి ఎంతో ఉపయోగపడుతుంది. ఆశ్రయించినవారికి నీడ ఇస్తుంది. సమాజంలో పుట్టిన వ్యక్తి కూడా స్వార్థ చింతన మానుకుని వ్యక్తిత్వాన్ని అభివృద్ధి చేసుకుని తనకు, తన కుటుంబానికే కాక సమాజానికి ఉపయోగపడాలి అనే సందేశాన్ని ఎంతో తేలికైన మాటలతో, . జీవితంలో నిరాశావాదానికి చోటులేదని,వృక్షం స్వయంకృషికి ప్రతీక అని వివరించాడు.

# డిజిటల్ యుగంలోనూ శ్రమ దోపిడీ

ఒక నిస్సహాయ దుర్భర పరిస్థితుల్లో ఉన్న వ్యక్తి శ్రమను ఉచితంగా లేదా అత్యల్ప వేతనమిచ్చి దోచుకోవడం, వెట్టిచాకిరి, బంధించి లేదా భయపెట్టి గృహ పనులను చేయించుకోవడం, బలవంతంగా పడుపు వృత్తిలోకి దించి వ్యాపారం చేయడం, మోసం చేస్తూ బలహీనులను వాడుకోవడం, మానవ హక్కుల హననాలు లాంటి చర్యలను "మానవ అక్రమ రవాణా"గా పేర్కొంటాం. నేటి అత్యాధునిక సమాజంలో కూడా ఇలాంటి భయంకర, అభ్యంతరకర దురాచారాలు కొనసాగడం అత్యంత ఆక్షేపణీయం. ఈ దురాచారాలు నేడు విశ్వవ్యాప్తంగా కొనసాగడం, మిలియన్ల అభాగ్యుల జీవితాలు చీకట్లోనే కలిసి పోవడం జరుగుతున్న సమయంలో ఇలాంటి మానవ అక్రమ రవాణా, అపరిమిత శ్రమ దోపిడీలను సామాన్య ప్రజానీకానికి అవగాహన పర్చడానికి అమెరికా లాంటి పాశ్చాత్య దేశాల్లో ప్రారంభమైన "జాతీయ మానవ అక్రమ రవాణా అవగాహన దినం" వేదికలను ప్రతి ఏట 11 జనవరిన పలు దేశాల్లో నిర్వహించడం ఆనవాయితీగా మారింది. బలవంతంగా అతి



కష్టమైన పనులను అక్రమార్కులు తమ స్వార్థం కోసం చేస్తుండడం, ఎదిరించిన కుటుంబాలను సహితం బెదిరించడం లేదా హింసించడం, మహిళల్ని బలవంతంగా పడుపు వృత్తిలోకి దించి వ్యాపారాలు చేయడం, శ్రమకు తగిన వేతనాలు చెల్లించకపోవడం, కనీస ఆహారాన్ని అందించకపోవడం, నిద్రకు కూడా తగు సమయం ఇవ్వకపోవడం, బయటి ప్రపంచానికి దూరంగా చీకటి గదుల్లో బంధించడం, వారి గుర్తింపును దాచడం, పాస్‌పోర్ట్/వీసా లాంటివి లాక్కోవడం లాంటి మానవ అక్రమ రవాణా దురాగతాలు జరుగకుండా చూసుకోవలసిన బాధ్యత ప్రభుత్వాల మీద అధికంగా ఉన్నప్పటికీ సాధారణ పౌర సమాజ చొరవ కూడా అవసరం అవుతుందని గమనించాలి. జాతీయ మానవ అక్రమ రవాణా అవగాహన దినం-2025 థీమ్‌గా "అక్రమ రవాణా లోపాలను సవరిస్తూ బలమైన సమాజ నిర్మాణం" అనబడే అంశాన్ని తీసుకున్నారు. మానవ అక్రమ రవాణా, శ్రమ దోపిడీలను తగ్గించడానికి లేదా నివారించడానికి స్థానిక సమాజ చొరవ, కార్యకర్తలను శిక్షణలు, సమాచార వ్యాప్తి, బాధితులను ఆదుకోవడం, దోపిడీ ముంగిట్లో నిలబడిన అభాగ్యుల రక్షణ, అవసర నైపుణ్యాలు, గుర్తించే నెట్‌వర్క్ వ్యవస్థల స్థాపన, ప్రభుత్వంతో పౌర సమాజం కలిసి పని చేయడం, మానవ అక్రమ రవాణాకు వ్యతిరేకంగా పోరాడుతున్న సంస్థల చొరవ, పాలసీలను రూపొందించి అమలు పరచడం, విద్యావంతుల విస్తృత ప్రచారం, అక్రమార్కులకు కఠిన శిక్షలు అమలు పరచడం లాంటి పలు చర్యలు దోహదపడతాయి. మానవ అక్రమ రవాణా, శ్రమ దోపిడీల పట్ల అవగాహన కలిగి ఉండడం మనందరి కనీస పాత్ర. మానవ హక్కులకు పట్టం కట్టడం, అక్రమార్జనపరుల భరతం పట్టడం, 11 జనవరి రోజుల బ్లూ రంగు దుస్తులు ధరించి అన్యాయానికి గురవుతున్న అభాగ్యులకు మన సంఘీభావాలను వ్యక్తం చేయడం మరిచి పోరాదు. శ్రమ దోపిడీ కనిపించని ప్రపంచ నిర్మాణంలో మనం కూడా భాగం అవుదాం, చీకటి గుహల్లో మగ్గుతున్న అస్థిపంజరాల జీవితాల్లో వెలుగులు నింపుదాం.

# జాతి ఘనతను చాటిన మహోన్నతుడు

భారత దేశం ఔన్నత్యాన్ని విదేశాలకు చాటిచెప్పిన హిందూ సన్యాసి స్వామి వివేకానంద. తన భావాలను సమాజానికి పంచి, మేల్కొలిపిన మహామనిషి ఆయన. స్వదేశంలోనే కాక విదేశాలలోనూ తమ ఉపన్యాసాలతో జీవిత పరమార్థాన్ని బోధించి, ప్రజలను జాగృతం చేసిన ప్రాసం గి కుడు. వివేకానందుడు. పాశ్చాత్య దేశాలలో అడుగిడి, హిందూమత ప్రాశస్త్యాన్ని చాటి చెప్పిన మొట్ట మొదటి హిందూ సన్యాసి వివేకానందుడు. 1863 జనవరి 12న బ్రిటిష్ బెంగాలు ప్రెసిడెన్సీ లోని, పశ్చిమ బెంగాల్ నందలి నేటి కోల్కతాలో జన్మించాడు. నరేంద్ర నాథునిగా నామాంకితుడైన వివేకానందుడు, బాల్యం నుండి రోజూ ధ్యానం చేసేవాడు. సన్యాసుల పట్ల యోగుల పట్ల అమితమైన ప్రేమను చూపేవాడు. వారు ఏది అడిగినా ఇచ్చేవాడు. పువ్వు పుట్టగానే పరిమళం ఇస్తుందన్నట్లుగా చిన్ననాటినుండే, నిస్వార్ధ గుణం ఆధ్యాత్మిక చింతనత అలవడ్డాయి. నరేంద్రుడు ఆట పాటలలో,



చదువులో ముందుంటూ ఏకసంతాగ్రహిగా ఉండేవాడు. ఆయన జ్ఞాపక శక్తి అమోఘం. 1880 వరకు మెట్రిక్యులేషన్ పూర్తి చేసి కళాశాలలో చేరాడు. చరిత్ర, సైన్సు తోపాటు పాశ్చాత్య తత్వశాస్త్రాన్ని ఆపోసన పట్టి, రోజురోజుకు జ్ఞాన తృష్ణ పెరుగుతూ, దైవం గురించి తెలుసు కోవాలని ఆసక్తి కనబరిచే వాడు. మూఢ నమ్మకాలను విడిచి పెట్టినా, సత్యాన్ని కనుగొనలేక పోయాడు. తన సందేహాలకు పండితులతో వాదనలు సంతృప్తిని ఇవ్వలేక పోయాయి. రామకృష్ణ పరమహంస తాను భగవంతుని కనుగొని ఉన్నానని చెప్పగా నరేంద్రుడు విన్నాడు. ఒకసారి మిత్రులతో కలిసి ఆయనను కలవడానికి దక్షిణేశ్వర్ వెళ్ళాడు. రామకృష్ణుడు భగవంతుని సంభాషణలో శిష్యులతో సంభాషిస్తూ ఉన్నాడు. నరేంద్రుని దృష్టి ఆయనపై పడి, కొద్దిపాటి మానసిక కల్లోలానికి లోనై, పాత జ్ఞాపకాలు ఏవో తట్టి లేపుతున్న అనుభూతికి గురయ్యాడు. నరేంద్రుని ఆకర్షణీయమైన రూపాన్ని చూసిన రామకృష్ణుడు, ఆశ్చర్యచకితుడై నీవు పాడగలవా? అని ప్రశ్నించి, నరేంద్ర నోట రెండు బెంగాలీ ఈ పాటలు విని, తాదాత్మ్యం చెంది, నరేంద్రుని తన గదికి తీసుకెళ్లి భుజం తట్టి ఇంత ఆలస్యమైనది ఏమిటి? ఇన్ని రోజులుగా నీ కోసం చూసి చూసి అలసి పోతున్నా. నా అనుభవాలన్ని సరైన వ్యక్తితో పంచుకోవాలనుకున్నా. నీవు సామాన్యుడు కావు. సాక్షాత్తూ దివి నుండి భువికి దిగి వచ్చిన దైవ స్వరూపుడవు. అని కళ్ళనీళ్ళ పర్యంతమయ్యాడు రామకృష్ణుడు. తర్వాత మీరు భగవంతుని చూశారా అని నరేంద్రుడు ప్రశ్నించాడు. అవును చూసాను. అవసరమైతే నీకు చూపించగలను అన్నాడు రామకృష్ణుడు. నెల దాటాక ఒకరోజు రామకృష్ణుడు మంచంపై విశ్రాంతి తీసుకుంటూ ఉండగా, పక్కన కూర్చోమన్నాడు. అలాగే ధ్యానం లోకి వెళ్లి, నరేంద్రుడి ఒడిలో తన కాలును ఉంచాడు. అంతే... నరేంద్రుడికి బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోయాయి. నన్ను ఏమి చేస్తున్నారు? నా తల్లిదండ్రుల వద్దకు వెళ్లాలి, అన్న నరేంద్రుని చూసి ఈ రోజుకి ఇది చాలు. అని కాలును తీశాడు. రోజులు గడిచేకొద్దీ వారి మధ్య ఆకర్షణ అధికమై, విడిచి ఉండలేని స్థితికి చేరుకున్నారు. నరేంద్రుడు రామకృష్ణుని ముఖ్య శిష్యుడైనాడు. ఆయన చెప్పిన అన్నింటితో ఏకీభవించే వాడు కాదు. ఎప్పటికప్పుడు నరేంద్రుని రామకృష్ణుడు దారికి తెచ్చేవాడు. నెమ్మదిగా ప్రాపంచిక సుఖాలపై వ్యామోహం తగ్గి, సన్యాసత్వం వైపు మొగ్గు చూపాడు. తండ్రి మరణించగా విద్యాసాగర్ పాఠశాలలో ఉపాధ్యాయ వృత్తిలో చేరాడు. గురువుకు గొంతు క్యాన్సర్ సోకి ఆరోగ్యం క్షీణించింది. ఉద్యోగం మాని, గురువు శు శ్రూషలో నిమగ్నమయ్యాడు. మరణించ బోయే రోజున నరేంద్రుని పిలిచి, మృదువుగా తాకాడు. ఆధ్యాత్మిక శక్తులన్నీ శిష్యునికి ధారపోశాడు. రామకృష్ణుని మరణానంతరం, గంగా నది తీరాన రామకృష్ణ మఠాన్ని స్థాపించాడు నరేంద్రుడు. మిగిలిన శిష్యులతో కలసి సన్యాసిగా మారి, ఆ మఠానికి నాయకుడయ్యాడు, అలా "వివేకానందుడు" అయినాడు. భారతదేశం గృహంగా, ప్రజలను సోదరులుగా భావించాడు. ఆస్తి అంతా ఒక కాషాయ వస్త్రం, కమండలం, శిష్యులు కలిగి, దేశమంతా పర్యటించాడు. పుణ్యక్షేత్రాలను సందర్శించాడు. నేలమీద నిద్రించాడు. ఆధ్యాత్మిక చర్చలతో కాలం గడిపాడు. మైసూరు మహారాజుతో పరిచయం కలిగి, పండితుల సభలో ఆయన చేసిన సంస్కృత ప్రసంగం మంత్ర ముగ్ధులను చేసింది. అమెరికా వెళ్లి వేదాంతాన్ని ప్రచారం చేసేందుకు, మహారాజు ఖర్చులు భరిస్తానన్నాడు. భాస్కర సేతుపతి పాలిత రామనాడును సందర్శించాడు. రామేశ్వరానికి వెళ్లి చివరకు కన్యాకుమారి చేరాడు. పాశ్చాత్య దేశాలకు వెళ్ళి, అక్కడ భారతదేశపు ఆధ్యాత్మిక విలువలను వారికి వివరించడం ప్రథమ కర్తవ్యంగా భావించాడు. దేశం నలుమూలల నుండి విరాళాలు సేకరించి, ప్రయాణానికి అవసరమైనవి తీసుకొని, 1893 మే 31 న బొంబాయి తీరం నుండి నౌకాయానం చేసి జూలైలో చికాగో చేరుకున్నాడు. ఒక మహిళ పరిచయం కాగా ఆమె ఇంట బస చేశాడు. హిందూ ధర్మం భారతీయ సంస్కృతిపై చిన్న సభలలో ప్రసంగాలు చేశాడు. హార్వర్డ్ విశ్వవిద్యాలయ గ్రీకు విభాగంలో ఆచార్యుడు జాన్ హెన్రీ రైట్ పరిచయ మయ్యాడు. 1893 సెప్టెంబర్ 11న, చికాగో సదస్సు ప్రారంభమైంది. అక్కడ చేరిన ప్రతినిధులలో ఆయన ఆయన చిన్నవాడు. ఉపన్యాసానికి ముందు సరస్వతి దేవిని, గురువును ప్రార్థించాడు. "అమెరికా దేశపు సోదరులారా" అని మధుర కంఠస్వరంతో అనగానే, సభ మూడు నిమిషాలు చప్పట్లతో మార్మోగింది. సమావేశానికి హాజరైన ప్రతివారు. ఆయన ప్రసంగాన్ని ప్రశంసించారు. వార్తా పత్రికలు ప్రముఖంగా ప్రచురించాయి. అక్కడి ప్రజలకు ఆరాధ్యుడయ్యాడు. అనతి కాలంలోనే స్వామీజీకి ప్రపంచ ప్రఖ్యాతి లభించింది. వాదనలో ఆయన్ను గెలిచే వారే లేకుండెను. హిందూ మతాన్ని వివరించ గల నైపుణ్యం, వికాస వంతమైన వ్యక్తిత్వంతో, హృదయాలను గెలవ గలిగాడు. స్వామీజీ వల్ల అభివృద్ధి చెందిన దేశాలన్నింటిలో, భారత దేశ గౌరవం పెరిగింది. ఎందరో శిష్యులైనా, ముఖ్యంగా మార్గరెట్ నోబుల్ అనే "సిస్టర్ నివేదిత" భారత దేశానికి వచ్చి ఉండి పోయింది. 1897 జనవరి 15 న మద్రాసు చేరాక రథం మీద ఊరేగించారు. "వ్యక్తి మోక్షమునకు, ప్రపంచ హితమునకు" అనే నినాదంతో, 1897 లో రామకృష్ణ మఠాన్ని స్థాపించాడు. భవనాలను నిర్మించాడు. ఆయన నేర్పిన ముఖ్యాంశాలలో "జీవుడే దేవుడు" అనేది మంత్రంగా మారింది. పేదవారికి సేవను "దరిద్ర నారాయణ సేవ" గా ప్రతిపాదించాడు. రాను రాను అంతర్ముఖుడైనాడు. 1902 జూలై 4న యథా విధిగా శిష్యులకు బోధనలు చేశాడు. ఉల్లాసంగా గడిపి, రాత్రి తొమ్మిది గంటల సమయాన చిన్నగా అరిచి, లేచి కూర్చొని, దీర్ఘంగా శ్వాస పీల్చి, నెమ్మదిగా శాశ్వత నిద్రలోకి జారుకున్నాడు. "అందరూ అనుకుంటే నిజమైన స్వేచ్ఛ లభిస్తుంది". అనే వేదాంత తత్వానికి చెందిన మహా మనీషి వివేకానందుడు. సిద్ధాంతాలు, పిడి వివాదాలు, సంప్రదాయాలు, దేవాలయాలు, మొదలైన వాటి గురించి ఆలోచించకు. మనిషి హృదయాలలో దేదీప్య మానమైన ఆత్మతో పోలిస్తే ఎందుకూ అవి కొరగావు. ఆ వస్తువే "ఆధ్యాత్మిక శక్తి". దాన్ని మొదట సముపార్జించాలి. ప్రతి మతంలో సిద్ధాంతాల్లో ఎంతో కొంత మంచి ఉంటుంది. వాస్తవానికి అన్ని మతాలు ఒకే సనాతన ధర్మం యొక్క అంశాలు. మందలో ఉండకు. వందలో ఉండేందుకు ప్రయత్నించు ప్రయత్నం చేసి ఓడిపో, కానీ ప్రయత్నం చేయడంలో మాత్రం ఉండిపోకు. మీ సహచరులకు నాయకత్వం వహించే తలంపు వద్దు. వారికి మీ సేవలు అందించాలి. ఇలా ఎన్నెన్నో హితవచనాలు బోధించాడు. భారత ప్రభుత్వం వివేకానందుని జన్మదినాన్ని, "జాతీయ యువజన దినోత్సవం"గా 1994 లో ప్రకటించింది. అటువంటి మనీషి యుగానికి ఒకరే పుడతారు. ఆయనను సజీవంగా చూస్తూ, బోధనలు వినడం, మనం చేసుకున్న పుణ్యం... అంటూ ఒక ఆంగ్ల పత్రిక వ్యాఖ్యానం స్వామీజీ వైశిష్ట్యాన్ని గుర్తు చేస్తుంది.